నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 11-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:79 పేజీలు:6 వెల: రూ.1/-

నిన్న స్కూటీ- నేడు కారులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత- వినూత్న ప్రచారం..

నిజామాబాద్, నవంబర్ 10: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం లో పాల్గొంటూ బీఆర్ఎస్ క్యాడర్‌లో జోష్ నింపుతున్నారు. నిన్నటికి నిన్న బీఆర్ఎస్ బోధన్ అభ్యర్థి షకీల్ నామినేషన్ సందర్భంగా స్కూటీ నడిపి అందరిని ఆకట్టు కున్నారు. శుక్రవారం నిజామా బాద్ అర్బన్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేష్ గుప్తా నామినేషన్ కార్యక్రమంలో భాగంగా.. బీఆరెస్ పార్టీ ఎన్నికల గుర్తు నమూనాగా గులాబీ అంబాసిడర్ కారును స్వయంగా నడిపి హల్‌చల్ చేశారు కవిత. ఎమ్మెల్యే అంబాసిడర్ కారు నడిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఆమె కారు వెనుక పార్టీ శ్రేణులు బైక్‌లు, కార్లతో భారీగా ర్యాలీగా సాగారు.

లోపభూయిష్టంగా కాంగ్రెస్ మైనారిటీ డిక్లరేషన్: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 10: కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిక్లరేషన్ లోపభూయిష్టంగా ఉన్నదని మంత్రి కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీ ఐడియాలజీతో మైనారిటీ డిక్లరేషన్ ఇచ్చినట్టుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు.

శుక్రవారం తెలంగాణభవన్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి.. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ కుట్రచేస్తోందని ఆరోపించారు. మైనారిటీల విషయంలో కాంగ్రెస్, బీజేపీ ఆలోచనలు ఒకేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీకి తప్పుడు వాగ్దానాలు చేయడం కోత్తేమీ కాదని, గతంలోనూ చాలా సార్లు ఇలాంటి తప్పుడు వాగ్దానాలు ఇచ్చిందని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ముస్లిం మైనారిటీలను బీసీలుగా గుర్తిస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందని, అలా చేస్తే మైనారిటీలు ప్రత్యేక హోదా పోతుందని అన్నారు. మైనారిటీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు, ముస్లింలకు మధ్య చిచ్చు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో చిచ్చు పెట్టాలని కుట్ర చేస్తోందని విమర్శించారు.

ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు రాజ్యాంగపరంగా మతపరమైన మైనారిటీలని మంత్రి కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యి ఆటలాడుతున్నాయని ఆరోపించారు. బీజేపీ ముఖ్య నేతల సీట్లలో కాంగ్రెస్ పార్టీ వీక్ క్యాండిడేట్స్‌ను నిలబెట్టిందన్నారు. 2004 నుంచి 2014 వరకు పదేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మైనారిటీల కోసం ఏం చేసిందని మంత్రి ప్రశ్నించారు. పదేళ్లలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీల కోసం కేవలం రూ.930 కోట్లు ఇస్తే.. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ రూ.10 వేల కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు.

ఉమ్మడి నల్లగొండలో ఎగిరేది గులాబీ జెండానే : మంత్రి జగదీశ్‌రెడ్డి

నల్గొండ, నవంబర్ 10: ఉమ్మడి నల్గొండ జిల్లాలో మళ్లీ ఎగిరేది బీఆర్ఎస్ జెండానేనని.. 12 అసెంబ్లీ స్థానాలకు 12 పార్టీ సొంతం చేసుకుంటుందని విద్యుత్‌శాఖ మంత్రి జీ జగదీశ్‌రెడ్డి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలోని శాలి గౌరారం మండలం అడ్లూర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థి గ్యాదరి కిశోర్, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్ష్య కార్పణ్యాలకు నిలయమైన తుంగతుర్తిలో ప్రశాంత వాతావరణం నెలకొల్పిన ఘనత కిశోర్‌దేనన్నారు.

దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ఇక్కడి ప్రజలు కిషోర్ నాయకత్వంలో అద్భుత ప్రగతిని తుంగతుర్తి చూస్తున్నారని అన్నారు. స్వలాభం కోసం గ్రామాల్లో రక్తం పారిచిన చరిత్ర గత పాలకులదేనన్నారు. గత పాలనలో గ్రామాల నుంచి పట్టణాలకు వస్తే అది కేవలం రాజకీయ కేసుల గురించినే ఉండేదన్నారు. బీఎన్‌రెడ్డి కలలను నిజం చేసింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 2లక్షల ఎకరాలను నన శ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. కిశోర్‌ను మూడోసారి గెలిపించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు.

మరోవైపు ఉమ్మడి నల్గొండ బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారాన్ని ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకే ఉపయోగించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం కొనసాగుతుందనే భావనతోనే ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు ఉన్నారన్న మంత్రి, మరోసారి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 బీఆర్ఎస్ గెలవడం ఖాయమన్నారు. అభ్యర్థులపై ప్రజలు చూపిస్తున్న ఆధారాభిమానాలే బీఆర్ఎస్‌పై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. వ్యవసాయ రంగంలో కేసీఆర్ తీసుకొచ్చిన అనేక చర్యలు జిల్లాలో వ్యవసాయ అభివృద్ధికి తోడ్పడిందన్నారు.

తాగు, సాగునీరు, విద్యుత్, రహదారుల సౌకర్యాలతో పట్టణాలకు వెళ్లిన ప్రజలు తిరిగి గ్రామాలకు వస్తున్నారని పేర్కొన్నారు. గత రెండు మేనిఫెస్టోలో 100శాతం అమలు చేసిన కేసీఆర్ మూడోసారి చెప్పిన పథకాలు అమలు చేస్తారనే నమ్మకం ప్రజలకు ఉందన్నారు. ప్రజలకు ఏం చేస్తామో చెప్పలేని దౌర్భాగ్య స్థితిలో కాంగ్రెస్ నేతలున్నారని విమర్శించారు. ఎన్నికలు అయిపోక ముందే సీఎం కుర్చీ కోసం కొట్లాడుకుంటున్న దౌర్భాగ్యపు పరిస్థితి కాంగ్రెస్ నేతలదన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో జిల్లాకు ఒరిగిందేమీ లేదన్నారు.

కాంగ్రెసోల్ల మాటలు నమ్మి మోసపోకండి : చల్లా ధర్మారెడ్డి

వరంగల్, నవంబర్ 10:కాంగ్రెస్, బీజేపీ పార్టీల వాళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోవ ద్దని, రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి, యువత భవిష్యత్తుకు బాసట చూపుతానని పరకాల నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గం సంగెం మండలంలోని నల్లబెల్లి, బాలునాయక్ తండా, కొత్తపల్లి, నార్లవాయి, ఎల్గూరు స్టేషన్, నర్సానగర్, బిక్కోజినాయక్ తండా తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. అరవై ఏండ్లు అధికారంలో ఉండి ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ.. ఎన్నికలు రాగానే ఆరు గ్యారెంటీలు అంటూ మోసపూరితమైన వాగ్దానాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు విశ్వసించరని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలను తెలంగాణ నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్లో ఐఈహెచ్‌ఏ కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 10:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్లో శుక్రవారం ఇండస్ట్రియల్ ఎన్విరాన్మెంటల్ హెల్త్ అండ్ హైజిన్ అప్లికేషన్స్ సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా విద్య శాఖ అధికారి రమేష్ హాజరయ్యారు. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జ్ బిట్స్ సందర్శించారు. విద్యార్థుల యొక్క సృజనాత్మకతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని, వివిధ రకాల ఎగ్జిబిట్స్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, ఎంఈఓ బనాజీ, జిల్లా సైన్స్ ఆఫీసర్ దేవయ్య, కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియ, ప్రభుత్వ సైన్స్ టీచర్ కృష్ణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్లో ఐఈహెచ్‌ఏ కార్యక్రమం

నేటి నిజం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్లో శుక్రవారం ఇండస్ట్రియల్ ఎన్విరాన్మెంటల్ హెల్త్ అండ్ హైజిన్ అప్లికేషన్స్ సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా విద్య శాఖ అధికారి రమేష్ హాజరయ్యారు. విద్యార్థులు తయారుచేసిన ఎగ్స్ బిట్స్ సందర్శించారు. విద్యార్థుల యొక్క సృజనాత్మకతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని, వివిధ రకాల ఎగ్జిబిట్స్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రమేష్, ఎంఈఓ బనాజీ, జిల్లా సైన్స్ ఆఫీసర్ దేవయ్య, కరస్పాండెంట్ నరాల దేవేందర్, ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియ, ప్రభుత్వ సైన్స్ టీచర్ కృష్ణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమైక్య పాలనలో జరిగిన అన్యాయాన్ని గుర్తుంచుకోవాలి : మంత్రి గంగుల

హైదరాబాద్, నవంబర్ 10:హైదరాబాద్, నవంబర్ 10: సమైక్య పాలనలో కరెంటు లేక సాగు, తాగునీరు లేక, అభివృద్ధికాక అరిగోసలుపడ్డామని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రస్తుతం పచ్చబడ్డ తెలంగాణలో చిచ్చు పెట్టేందుకు తెలంగాణ వ్యతిరేక శక్తులన్నీ ఏకమై కేసీఆర్‌ను ఓడగొట్టేందుకు కుట్రలు పన్నారని విమర్శించారు.

కొత్తపల్లి మండలంలోని కమాన్‌పూర్, బడ్డిపల్లి గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ సుభిక్షంగా ఉండాలంటే కేసీఆర్‌ను బలపరచాలన్నారు.

తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు. ఓటువేసే ముందు సమైక్య పాలనలో జరిగిన అన్యాయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలో పింఛను ఇవ్వలేదని.. కొత్తగా పింఛన్ కావాలంటే.. మరో లబ్ధిదారు చావుకోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. కానీ, స్వయం పాలనలో సమస్యలన్నీ పరిష్కారమై ఇప్పుడిప్పుడే ముఖాలు తెల్లబడుతున్నాయన్నారు.

తెలంగాణ వ్యతిరేకులు ఇక్కడి సంపదను దోచుకొని.. తెలంగాణను గుడ్డి దీపం చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ లేని తెలంగాణను ఊహించుకోలేమని.. ఆంధ్రోళ్ల మాటలు నమ్మి మోసపోతే మన నీళ్లు, నిధులు దోచుకుంటారని హెచ్చరించారు.

తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకుందామని ఢిల్లీ పాలకుల చేతుల్లో తెలంగాణను పెట్టొద్దని, వారి చేతుల్లోకి తెలంగాణ పోతే కుక్కలు చింపిన విస్తరిని చేస్తారన్నారు.

కర్ణాటక ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్‌దని, వారి మాటలు నమ్మి మన పోరగాళ్ల నోట్లో మన్ను కొట్టొద్దని పిలుపునిచ్చారు. మళ్లీ ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికలప్పుడే కనిపించి ఆ తర్వాత కనిపించకుండా పోతారన్నారు. బీజేపీ కాంగ్రెస్‌లకు ఓటేస్తే ఆంధ్ర పెత్తనమే అని, ఆంధ్రోళ్ళు తెలంగాణను ఎత్తుకుపోదామని చూస్తున్నారన్నారు.

జగన్నాథుడి ఆలయంలో తొక్కిసలాట.. 10 మందికి గాయాలు

న్యూఢిల్లీ, నవంబర్ 10:ఒడిశాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పూరీ జగన్నాథ ఆలయంలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 10 మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఒడిశాలో గత పౌర్ణమి నుంచి కార్తీక మాసం ప్రారంభమైన నేపథ్యంలో కార్తీక మాసం శుక్రవారాన్ని పురస్కరించుకొని ఇవాళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయ సందర్శనకు వెళ్లారు.

ఈ క్రమంలో ఉదయం ఆలయంలో 'మంగళ ఆలతి' నిర్వహించారు. అనంతరం భక్తులను స్వామివారి దర్శనానికి అనుమతించారు. దీంతో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయంలోకి నెట్టుకుంటూ వెళ్లడంతో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ఘటనలో సుమారు 10 మంది భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వారందరినీ పూరీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ముగిసిన నామినేషన్‌ల పర్వం - చివరి నిమిషంలో అభ్యర్థుల ఉరుకులు పరుగులు

హైదరాబాద్, నవంబర్ 10:తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల గడువు ముగిసింది. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్ వేసేందుకు ఆర్వో కార్యాలయానికి వెళ్లి క్యూలో వున్న అభ్యర్థులకు అధికారులు అవకాశం కల్పించారు. చివరి రోజు కావడంతో ప్రధాన పార్టీల నుంచి భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. సమయం మించి పోవడంతో కొందరు అభ్యర్థులు పరుగులు తీశారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన, 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు ఎన్నికల సంఘం గడువు విధించింది. నవంబర్ 30న పోలింగ్ జరగనుండగా.. డిసెంబర్ 3న ఫలితాలు విడుదల కానున్నాయి.

నేడు వెయ్యికి పైగా నామినేషన్లు దాఖలైనట్లు సమాచారం గురువారం ఒక్కరోజే 1133 నామినేషన్లు దాఖలు కాగా.. నిన్నటి వరకు 2478 నామినేషన్లు దాఖలయ్యాయి. .. ఇప్పటికే . తెలంగాణ సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహా హేమాహేమీలు నామినేషన్లు వేశారు. రేవంత్ రెడ్డి కామారెడ్డి, కొడంగల్ లోనూ , ఈటల హుజూరాబాద్, గజ్వేల్ లోనూ, కెసిఆర్ గజ్వేల్, కామారెడ్డిలలోనూ నామినేషన్స్ దాఖలు చేశారు..

నారాయణ్‌ఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థిత్వం మార్పు.. పట్లోళ్ల సంజీవరెడ్డి ఖరారు

నారాయణ్‌ఖేడ్ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: కాంగ్రెస్ పార్టీ శుక్రవారం అసెంబ్లీ ఎన్నికల నామినేషన్‌ల గడువుకు కొన్ని గంటల ముందు నారాయణ్‌ఖేడ్‌లో అభ్యర్థిని మార్పు చేసింది. ముందుగా సురేష్‌కుమార్ షెట్కార్‌కు నారాయణ్‌ఖేడ్ అభ్యర్థిత్వాన్ని కట్టబెట్టిన కాంగ్రెస్.. ఇవాళ అతడి స్థానంలో డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది.అంతకుముందు ఖేడ్ అభ్యర్థి మార్పునకు సంబంధించిన ప్రతిపాదనను తెలంగాణ పీసీసీ కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లింది. ఆ ప్రతిపాదనను పరిశీలించిన పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదం తెలిపారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది.

కృష్ణవేణి పాటశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 10:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి పాటశాలలో శుక్రవారం ముందస్తు

దీపావళి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. దీపావళి ఎందుకు జరుపుతారు అనే విషయాన్ని తెలిపే ఒక్క నృత్య ప్రదర్శన చేశారు. దీనికి ప్రత్యేక అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ సన్నిధి వెంకట కృష్ణ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ హిందువులు జరుపుకొనే పండుగలలో ప్రత్యేకం అన్నారు.

దీపావళి పండుగ ప్రతి సంవత్సరం హిందూ క్యాలెండర్ ప్రకారం అక్టోబర్ లేదా నవంబర్ నెలలో జరుపుకుంటారని తెలిపారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త వహించాలని, పెద్దల సమక్షంలోనే టపాసుల కాల్చాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కళ్యాణ్ కుమార్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

నేటి కందం- నేటికీ అందం

కం॥ పుట తెరగుల ఖ్యాతనము లూ
కల భావము నాసగు శక్తి కమ్మగ నిడు-నే
టు-నేడు-జరుపు గావలె-
టుట టుట పెంపొందు నళియుడిద్దాపిదినమున్!!

-రాధశ్రీ

(నవంబర్ 11 జాతీయ విద్యాదినం..) సెల్:9494481210

ఖలిస్థాన్ తీవ్రవాద గ్రూప్ హెచ్చరికలు.. ఢిల్లీ, పంజాబ్ ఎయిర్‌పోర్టుల్లో ఆంక్షలు

న్యూ ఢిల్లీ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స):ఖలిస్థాన్ తీవ్రవాది సిఖ్ ఫర్ జస్టిస్ గ్రూప్ సహ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఢిల్లీ, పంజాబ్ ఎయిర్‌పోర్టుల్లో సందర్శకుల ప్రవేశంపై ఆంక్షలు విధించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు, పంజాబ్‌లోని అన్ని ఎయిర్ పోర్టుల్లో సందర్శకులకు ఎంట్రీ పాస్‌లు జారీ చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని కేంద్రం ఆదేశించింది. నవంబర్ 30వ తేదీ వరకూ ఇదే పరిస్థితి కొనసాగుతుందని బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ స్పష్టం చేసినట్లు సదరు వర్గాలు తెలిపాయి. అయితే, ఈ ఎంట్రీ పాస్‌లకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపు ఉంటుందని పేర్కొన్నాయి.ఈ నెల 19న ఎయిర్ ఇండియా విమానాల్లో సిక్కులు ప్రయాణించొద్దని ఖలిస్థాన్ తీవ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ హెచ్చరించిన విషయం తెలిసిందే. 'నవంబర్ 19న ఎయిర్ ఇండియా విమానాల్లో ప్రయాణించొద్దని మేము సిక్కులను కోరుతున్నాం. ఆ రోజు ప్రపంచ దిగ్బంధం ఉంటుం ది. మీ ప్రాణాలకు ప్రమాదం' అని గుర్‌పత్వంత్ ఒక వీడియోలో హెచ్చరించారు. అదేవిధంగా నవంబర్ 19న ఢిల్లీ విమానాశ్రయాన్ని మూసేయనున్నట్టు.. దాని పేరును మార్చనున్నట్టు గుర్‌పత్వంత్ చెప్పారు. అదే రోజు క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ జరుగుతుండటాన్ని గుర్తుచేశారు. ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధం నుంచి మోదీ పాఠాలు నేర్చుకోకపోతే అలాంటి ప్రతిస్పందనే భారత్‌లో ఎదుర్కోవాల్సి ఉంటుందని గత నెల 10న గుర్‌పత్వంత్ ప్రధాని మోదీకి హెచ్చరికలు చేశారు.

బోడెపుడి రాజా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన తుమ్మల

ఖమ్మం, నవంబర్ 10::(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ రఘునాథపాలెం మండలంలో గణేష్ గార్డెన్ లో బోడెపుడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బోడెపుడి రాజా తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించిన తుమ్మల ప్రసంగంలో రుషికొండ ప్రస్తావన రఘునాథపాలెం మండలంలో మట్టి గుట్టలు రుషికొండలా కరిగి పోయాయి. అక్రమ మట్టి వ్యాపారంతో వెయ్యి కోట్లు..అక్రమ ఇసుక వ్యాపారంతో వెయ్యి కోట్లు దోచుకున్నారు. మాఫీయా గ్యాంగ్ లు పోషిస్తూ స్థలాలు కబ్జా చేస్తోన్నారు. ఖమ్మంలో ఎన్నడూ లేని అరాచకం రాజ్య మేలుతుంది. రఘునాథపాలెం మండలం గ్రామాల్లో బీఆర్ఎస్ కు డిపాజిట్లు రాకుండా చేయాలి. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉంటారు. బెదిరింపులు పోలీస్ కేసులతో కాంగ్రెస్ శ్రేణులను భయపెడుతున్నారు. అవినీతి లేని అభివృద్ధి ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని తుమ్మల పిలుపు.

అత్యవసర సేవల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వివరాలు సిద్ధం చేయాలి

-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా,

పోస్టల్ బ్యాలెట్ కోసం 12 ఆ అందించిన వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కల్పించాలని ,జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. ఎన్నికల నోడల్ అధికారులు తో సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర సేవలునిర్వహిస్తున్న సిబ్బందికి ఓటింగ్ అవకాశం కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. విద్యుత్,అగ్నిమాపక ,రవాణా, బాఔఒ, రైల్వే , వైద్యా, ఖీనీ జూనీ, ంజూనీ, పోలిస్, డ్రైవర్లు,ఈఆ,ఆఖా, ఎూ , రెవేన్యూ,అత్యవసర శాఖలు , నిర్ణీత ఫారం-12(డి) పూర్తి చేసిన వారు వారి నియోజక వార్గాల అధికారులకు సమాచారం అందించి పోస్టల్ బ్యాలట్ లో ఓటు వినియోగించుకోవాడనికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా సూచించారు. కలెక్టరు ఛాంబర్ లో శుక్రవారం అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 80 సంవత్సరాల వయస్సు పైబడిన సీనియర్ సిటిజన్లకు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు, కోవిడ్ పాజిటివ్ కలిగిన వారికి ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు ఉందన్నారు. అదేవిధంగా అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని అన్నారు. అయితే పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేందుకు వీలుపడని వారు, పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకుంటే బాగుంటుందని సూచించారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించే ఫారం -12 (డీ)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఫారం -12 (డీ) దరఖాస్తులు నోడల్ అధికారి నుండి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి పొందినవారు, ఎన్నికల సంఘం పోర్టల్ నుండి డౌన్ లోడ్ చేసుకున్నవారు ఉపయోగించుకోవాలనీ, దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్.ఓ కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం ఇవ్వరని, ఓటరు జాబితాలో వారి పేరును పోస్టల్ బ్యాలెట్ కింద మార్కింగ్ చేయబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్ ,వేంకటేశ్వర్లు ఆఖీం పద్మ శ్రీ జిఖ అఖా,ఆఖా ,నోడల్ అధికారులు , అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి విద్యావేత్త ఓ మహత్తర శక్తి..!

(11 నవంబర్ "జాతీయ విద్యా దినోత్సవం" సందర్భంగా)

ప్రతి విద్యావేత్త ఓ మహత్తర శక్తి మాత్రమే కాదు, ఓ బహుళ అనువర్తిత వ్యవస్థ. మేధోశక్తి మాత్రమే సమాజ గతిని మార్చగలిగే అమూల్య వనరు అని మనకు తెలుసు. ప్రపంచ దేశాల అభివృద్ధిని విద్యా సంపన్నుల సంఖ్యతో ప్రమాణీకరించడం పరిపాటి అయ్యింది. విద్యలేని వాడు విలువలేని వింత జీవి అంటున్నాం. దేశ ప్రగతికి ప్రథమ ప్రాధాన్యతనిస్తూ, కుటుంబ ఎదుగుదలకు, వ్యక్తిగత వికాసానికి దోహదపడగలిగేది మాత్రమే అసలైన విద్య. విద్యతో వివేకం తోడైతేనే ఉన్నత వ్యక్తిత్వం సిద్ధిస్తుంది. బుద్ధిలేని నిరక్షరాస్యుడి కన్న అనైతిక విద్యావంతుడు జాతికి అతి ప్రమాదకరం.

విద్య ప్రయోజనాలు:

విద్య ప్రయోజనాలలో ప్రకాశవంతమైన వ్యక్తిత్వం, దేశాభివృద్ధికి దోహదపడడం, సమాజాన్ని జాగృత పరచడం, అవకాశాలను వినియోగించుకోవడం, ఉద్యోగాన్ని పొందడం, ఆదాయం పెరిగి పేదరికం తగ్గడం, నాణ్యమైన జీవితాన్ని గడపడం, నేర ప్రవృత్తిని ద్వేషించడం, ఆర్థిక సామాజిక సంస్కృతిక సమానత్వాన్ని నమ్మడం, మానవీయ విలువలను జీర్ణించుకోవడం, జీవన ప్రమాణాలు పెరగడం, కుటుంబ అభివృద్ధి జరగడం, చక్కటి జీవనశైలిని పాటించడం, వృత్తిలో ఎదగడం, ఆలోచనా విస్తృతి, సంభాషణా చాతుర్యం పెరగడం లాంటి పలు సుగుణాలు విద్యతో ప్రాప్తిస్తాయి. సన్మార్గంలో నడవడం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం, విజ్ఞానాన్ని కాచివడబోయడం, శారీరక మానసిక సమతుల్యతను నిలుపుకోవడం, పలు రకాలైన నైపుణ్యాలను స్వంతం చేసుకోవడం, సరైన ప్రశ్నలకు ధీటైన సమాధానాలు ఇవ్వగలగడం, గౌరవాన్ని పొందడం, తార్కిక విశ్లేషణ కలిగి ఉండడం లాంటి అనువర్తనాలు అనేకం విద్యావేత్తలకు ఉంటాయి.

మౌలాన అబుల్ కలామ్ ఆజాద్ జన్మదినం:

దేశం గర్వించదగ్గ విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు, మేధావి, పరిపాలనాదక్షుడైన మన దేశ ప్రథమ విద్యాశాఖామాత్యులు (1947-58) మౌలాన అబుల్ కలామ్ ఆజాద్ పుట్టిన రోజు 11 నవంబర్ 1888న 'జాతీయ విద్యా దినం' (2008 నుంచి) జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ రోజున సామాన్య ప్రజలకు

విద్య ప్రాధాన్యం పట్ల అవగాహన కల్పించుట జరుగుతోంది. ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా దేశం గర్వించదగిన (1951లో) ఐఐటీ-ఖరగ్‌పూర్, ఐఐయస్‌సి-బెంగళూరు, (1953లో) యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి)లకు అంకురార్పన చేశారు. దేశ అక్షరాస్యత రేటు పెంచడానికి వయోజన విద్య, అక్షరాస్యత రేటు పెంచే కార్యక్రమాలను ప్రారంభించారు. భారతదేశాన్ని అనాదిగా పట్టి పీడిస్తున్న అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం లాంటి సమస్యల వల్ల దేశంలో అందరికీ కనీస విద్య అందని ద్రాక్షే అయ్యింది.

అక్షరాస్యత, కంప్యూటర్ పరిజ్ఞానం:

నేడు భారతదేశ అక్షరాస్యతా రేటు 77.7 శాతం మాత్రమే ఉంది. ఇండియాలో అధిక అక్షరాస్యత రేటు కలిగిన రాష్ట్రాలలో కేరళ (96.2 శాతం), ఢిల్లీ (88.7 శాతం), ఉత్తరాఖండ్ (87.6 శాతం), హిమాచల్ (86.6 శాతం)లు ముందు వరుసలో ఉన్నాయి. భారత్‌లో అల్ప అక్షరాస్యత రేటు ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ (66.4 శాతం), రాజస్థాన్ (69.7 శాతం), బీహార్ (70.9 శాతం), తెలంగాణ (72.8 శాతం)లు జాబితా చివరలో ఉన్నాయి. మన దేశ గ్రామీణుల్లో 73.5 శాతం, పట్టణాల్లో 87.7 శాతం అక్షరాస్యత రేటు నమోదైంది. భారత్‌లో పురుషుల్లో 84.7 శాతం, మహిళల్లో 70.3 శాతం గమనించబడింది. గ్రామీణ కుటుంబాల్లో 4 శాతం, పట్టణ కుటుంబాల్లో 23 శాతం కంప్యూటర్ వసతులు కలిగి ఉన్నాయి. 15 - 29 ఏళ్ల గ్రామీణ యువత 24 శాతం, పట్టణ యువత 56 శాతం కనీక కంప్యూటర్ పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నారు.

భారత ఉన్నత విద్య వ్యవస్థ:

ప్రపంచ దేశాల్లో అమెరికా, చైనాల తరువాత మన దేశం 3వ అతి పెద్ద ఉన్నత విద్యా వ్యవస్థను కలిగి ఉన్నది. విశ్వ దేశాల్లో అత్యధిక యూనివర్సిటీలు కలిగిన దేశంగా భారత్‌కు పేరుంది. మన దేశంలో 56 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, 459 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, 127 డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, 430 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. గుజరాత్‌లో అత్యధికంగా 94 యూనివర్సిటీలు ఉన్నాయి. భారతదేశంలో 1.5 మిలియన్ల పాఠశాలల్లో 260 మిలియన్ల విద్యార్థులు ఉన్నారని, పాఠశాల విద్యలో మన దేశం చైనా తరువాత 2వ స్థానంలో ఉన్నది. ఇండియా ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి(గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, జిఆర్‌ఈ) 27.1 శాతం నమోదైంది. లక్ష జనాభాకు అందుబాటులో ఉన్న కళాశాలల సంఖ్యలో బీహార్‌లో 7, తెలంగాణలో 59 ఉండగా, దేశ సగటుగా 28 కళాశాలలు ఉన్నాయి. మన దేశంలో ఉన్నత విద్య పూర్తి చేసిన వారికి విజ్ఞానం, ఉద్యోగ సాధన నైపుణ్యాలు, సాంకేతిక నైపుణ్యాలు ఆశించిన స్థాయిలో కనిపించకపోవడం విచారకరం.

ఉన్నత విద్య ప్రమాణాల్లో వెనుకంజ:

విద్యాలయాల్లో వసతుల లేమి, కనీస మౌళిక వనరుల కొరత, ఆర్థిక లోటు, అవినీతితో నిండిన విద్యాలయాల మాఫియా, విద్యను వ్యాపారంగా చూసే యాజమాన్యాలు, నిష్ణాతులైన అధ్యాపకుల కొరత లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. విద్యార్థి : ఉపాధ్యాయ నిష్పత్తి అమెరికాలో 13 : 1, చైనాలో 20 : 1 ఉండగా, ఇండియాలో 30 : 1 ఉండడం మన విద్య వ్యవస్థ పట్ల పాలకుల అంకితభావం తేటతెల్లం అవుతున్నది. మన దేశంలో 25 శాతం కళాశాలలు/విశ్వవిద్యాలయాలు మాత్రమే గుర్తింపు పొందగా, వీటిలో 30 శాతం కళాశాలలు, 45 శాతం శ్వవిద్యాలయాలు మాత్రమే 'ఏ' గ్రేడ్ జాబితాలో ఉన్నాయి. పరిశోధనల్లో అల్ప ప్రమాణాలు, ఆధునిక ప్రయోగశాలల లోటు, ఇంటర్‌డిసిప్లినరీ పరిశోధనల లేమి, తక్కువ స్థాయి పరిశోధనలకు పిహెచ్‌డి పట్టాలు, పారిశ్రామిక అనుసంధానం లేకపోవడం లాంటి అవాంఛనీయ వాస్తవాలు బాధను కలిగిస్తున్నాయి. ఇండియా ఆర్ అండ్ డి (పరిశోధనలు మరియు అభివృద్ధి) విభాగంలో జిడిపీలో 0.7 శాతం ఖర్చు జరిగితే, అమెరికాలో 2.8 శాతం, చైనాలో 2.1 శాతం, ఇజ్రాయిల్‌లో 4.3 శాతం ఖర్చు చేయబడుతున్నది.

ప్రపంచ అత్యుత్తమ 1000 విశ్వవిద్యాలయాలలో ఇండియాకు చెందిన 50 విశ్వవిద్యాలయాలు మాత్రమే ఉండడం ఆశ్చర్యాన్ని, బాధను కలిగిస్తున్నది. ఉత్తమ ప్రమాణాలతో ఉన్నత విద్యను, సద్గుణ సంపదలను, వివేకాన్ని, ఉద్యోగ సాధన నైపుణ్యాలను కలిగి యువ భారతమంతా సౌభాగ్య భారతిని నిర్మించడంలో సఫలం కావాలని దీవిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

-స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగాలి

-ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు పని చేయాలి

- జనరల్ అబ్జర్వర్లు పవన్ కుమార్, ఐఎఎస్ దీపక్ సింగ్లా, ఐఎఎస్

సంగారెడ్డి, నవంబర్ 10: ఓటర్లు ఎలాంటి వత్తిడిలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని జనరల్ అబ్జర్వర్లు పవన్ కుమార్, దీపక్ సింగ్లా

కోరారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ పరిశీలనకు ఎన్నికల కమిషన్ జహీరాబాద్, సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్ గా కేటాయించిన పవన్ కుమార్, ఐఏఎస్, నారాయణఖేడ్, అందోల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించిన దీపక్ సింగ్లా, ఐఏఎస్ లు గురువారం జిల్లాకు చేరుకుని, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం లో జిల్లా ఎన్నికల అధికారి, ఎస్పీ, నోడల్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులందరూ తమ తమ విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి శాంతిభద్రతల విషయమై అప్రమత్తంగా ఉంటూ మూర్తిస్థాయి భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా నగదు, మద్యం, వస్తువుల పంపిణీ పోలింగ్ కు మూడు రోజుల ముందుగా జరిగే అవకాశం ఉంటుందని గట్టి నిఘా పెట్టాలని సూచించారు. కంట్రోల్ రూమ్ కంప్లైంట్ సెల్ కు ఫిర్యాదులు రాగానే నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవాలన్నారు. పిడబ్ల్యుడి ఓటర్లు, సీనియర్ సిటిజన్స్ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్య పరచాలని సూచించారు. బెల్ట్ షాపులను నియంత్రించాలని, అక్రమ మద్యం రవాణా అరికట్టడంపై దృష్టి సారించాలన్నారు.

గత ఎన్నికలలో పోలింగ్ శాతం బాగుందని, ఎన్నికల నిర్వహణకు జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లు, పోలింగ్ శాతం పెరుగుదలకు తీసుకుంటున్న చర్యలు, ఎన్నికల విధులకు కేటాయించిన వివిధ బృందాలు, ఏర్పాటు చేసిన నోడల్ అధికారులు, చేస్తున్న పనులు తదితర అంశాలపై తయారుచేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ బాగుందని కితాబు నిచ్చారు. అంతకు ముందు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ డాక్టర్ శరత్ పిపిటి ద్వారా జిల్లాలో గల ఓటర్ల సంఖ్య, ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేసిన నోడల్ అధికారుల వివరాలు, ఆయా కమిటీలు చేస్తున్న పనులు, ఇచ్చిన శిక్షణలు, పోలింగ్ శాతం మరింత పెంచేలా తీసుకుంటున్న చర్యలు, చేస్తున్న స్వీప్ కార్యక్రమాలు, ఇప్పటివరకు సీజ్ చేసిన మద్యం, నగదు తదితరాల వివరాలను, వారికి వివరించారు. జిల్లా ఎస్పీ రూపేష్ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు, జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టు , సీజర్స్, తదితరాలను వివరించారు. పిమ్మట జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను, సోషల్ మీడియా సెల్, ఎంసీసి, ఈ ఈ ఎం సి, సి విజిల్, జిల్లా గ్రీవెన్స్ సెల్ ను ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు పరిశీలించారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఆయా విభాగాలలో చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అబ్జర్వర్ల వెంట జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఎస్పీ రూపేష్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, అదనపు ఎస్పి అశోక్, తదితరులు ఉన్నారు.

కోల్‌కతలోని హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ పనితీరును సమీక్షించిన గనుల శాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు

న్యూఢిల్లీ, నవంబర్ 10:కంపెనీ కార్యకలాపాలను సమీక్షించేందుకు గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వి ఎల్ కాంత రావు నిన్న కోల్‌కతాలోని హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ కార్పొరేట్ కార్యాలయాన్ని సందర్శించారు.

శ్రీ రావుకు శ్రీ ఘనశ్యామ్ శర్మ, ఉపేంద్ర కుమార్ పాండే, మరియు ఇతర సీనియర్ అధికారులు, అతని తొలిరోజున ఘనంగా స్వాగతం పలికారు. తామ్రా భవన్, హెచ్‌సిఎల్ కార్పొరేట్ కార్యాలయాన్ని సందర్శించారు. వివరణాత్మక ప్రెజెంటేషన్‌లో, సెక్రటరీ కంపెనీ యొక్క మొత్తం కార్యకలాపాలతో పాటు దాని కొనసాగుతున్న ప్రాజెక్ట్‌ల గురించి వివరించారు. ఈ సమావేశంలో, శ్రీ వి ఎల్ కాంత రావు, హెచ్‌సిఎల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సుదీర్ఘంగా సంభాషించారు. భారతదేశంలోని ఏకైక రాగి త్రవ్వకం సంస్థగా కంపెనీకి ఉన్న ప్రత్యేక స్థానాన్ని కొనియాడుతూ, రాగి ఖనిజం మరియు మెటల్- ఇన్-కాన్సెంట్రేట్ ఉత్పత్తిని పెంచడంపై దృష్టి సారించాలని శ్రీ రావు అందరినీ కోరారు.

పరిపాలనా, విధానపరమైన విషయాల్లో గనుల మంత్రిత్వ శాఖ అన్ని విధాలా సహాయ, సహకారాలు, సహాయాన్ని అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. కంపెనీకి ఉజ్వలమైన భవిష్యత్తును నిర్మించేందుకు హెచ్ఎల్ సిబ్బంది తమ అత్యుత్తమ అడుగులు వేయాలని శ్రీ రావు ప్రోత్సహించారు.

ఘనంగా నిర్వహించిన భారత రాష్ట్రపతి ఉత్తరాఖండ్ రాష్ట్ర స్థాపన దినోత్సవ వేడుక

న్యూఢిల్లీ, నవంబర్ 10:ఈరోజు (నవంబర్ 9, 2023) డెహ్రాడూన్‌లో జరిగిన ఉత్తరాఖండ్ రాష్ట్ర వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త గుర్తింపుతో ఉత్తరాఖండ్‌లోని కష్టజీవులు అభివృద్ధి, ప్రగతిలో కొత్త శిఖరాలను అధిరోహించడం సంతోషించదగ్గ విషయమని ఆమె అన్నారు.

ఉత్తరాఖండ్ భౌతిక మరియు డిజిటల్ అనుసంధానం నిరంతరం పెరుగుతోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. ప్రభుత్వం కూడా విపత్తు నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఉత్తరాఖండ్‌లో బహుళ కోణాల పురోగతి పెట్టుబడిదారుల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తోందని ఆమె పేర్కొన్నారు. డెహ్రాడూన్‌లో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ కోసం రోడ్-షోల సందర్భంగా గత వారం వరకు 81,500 కోట్లకు పైగా అవగాహన ఒప్పందాలు జరిగాయని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రయత్నాలు ఉత్తరాఖండ్ యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

ఉత్తరాఖండ్ అభివృద్ధిలో పర్యావరణం మరియు ఆర్థిక వ్యవస్థ రెండింటికీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్రపతి గమనించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్థూల పర్యావరణ ఉత్పత్తి (జిఇపి)ని అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వ చొరవను ఆమె ప్రశంసించారు. సహజ వనరులతో నిండిన రాష్ట్రంలో రాష్ట్ర జిడిపితో పాటు రాష్ట్ర జిఇపిపై దృష్టి సారించడం సుస్థిర అభివృద్ధిని బలోపేతం చేస్తుందని ఆమె పేర్కొన్నారు.

ఉత్తరాఖండ్ భూమి ధైర్యవంతుల భూమి అని రాష్ట్రపతి అన్నారు. ఈ రాష్ట్ర యువత భారత సాయుధ దళాలలో చేరి, భారతమాతను కాపాడుకోవడంలో గర్వంగా ఉంది. దేశ భద్రత పట్ల మక్కువ ప్రతి పౌరునికి ఆదర్శప్రాయమని ఆమె పేర్కొన్నారు. భారత సైన్యంలోని రెండు రెజిమెంట్లు - కుమావోన్ రెజిమెంట్ మరియు గర్వాల్ రెజిమెంట్ - ఉత్తరాఖండ్ ప్రాంతాలకు పేరు పెట్టబడిందని ఆమె హైలైట్ చేసింది. ఇది ఉత్తరాఖండ్ యొక్క శౌర్య సంప్రదాయాన్ని నొక్కి చెబుతుంది.

పద్మారావు అసమర్థత వల్ల సికింద్రాబాద్ అసెంబ్లీలో కుంటుపడిన అభివృద్ధి

- మేట్టుగుడలో పాదయాత్ర నిర్వహించిన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి

సికింద్రాబాద్ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);సికింద్రాబాద్ నియోజకవర్గంలో గత వది సంవత్సరాల నుంచి శాసన సభ్యులుగా కొనసాగుతున్న టి.పద్మా రావు అసమర్థత వల్ల సికింద్రాబాద్ అసెంబ్లీలో అభివృద్ధి కుంటుబదిందని సికింద్రాబాద్ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకల సారంగపాణి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని మేట్టుగుడలో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ టి.పద్మారావు ప్రజల సమస్యలను ప్రక్కకు పెట్టి తన స్వారదం కోసం, ,తన అనుయాయుల కోసం పనిచేసాడన్నారు. నియోజకవర్గం లో కొంత మందికే, పార్టి కార్యకర్తలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇచ్చారు తప్ప నిజమైన అర్హులైన పేదలను విస్మరించారని విమర్శించారు. ఆయన ఎక్కడికి వెళ్ళినా ప్రజలనుండి వ్యతిరీకత వస్తుందీ తప్ప స్పందన రావడం లేదాంటే ఆయన పనితీరుకు నిదర్శనమన్నారు.. సికింద్రాబాద్ నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సారంగా పాణి అన్నారు. తనను అత్యధిక మెజారిటితో గెలిపించాలని, తను గెలిచినా వెంటనే నిరుద్యోగ సమస్య పై ప్రత్యేక ద్రుష్టి పెడుతానన్నారు.రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసిన పద్మా రావు వడ్డెర బస్తిలో ఆసుపత్రిని కట్టించలేకపోయరన్నారు. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇస్తే సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని సారంగా పాణి హామీ ఇచ్చారు.

కోచ్‌లు ద్రోణాచార్య లాంటి వారు-ప్రతి క్రీడాకారుడి ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తారు- ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, నవంబర్ 10:ప్రస్తుత జాతీయ క్రీడల ఎడిషన్‌లో క్రీడల సంఖ్య పెరగడాన్ని భారత ఉపాధ్యక్షుడు శ్రీ జగదీప్ ధన్‌ఖర్ ఈరోజు ప్రశంసించారు. సాంప్రదాయ క్రీడల పరిచయం భారతీయ సంస్కృతికి పునరుజ్జీవనానికి దారితీసిందని ఆయన ప్రత్యేకంగా నొక్కి చెప్పారు. ఆశావాదాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సంప్రదాయ క్రీడలు ఒలింపిక్ వేదికపై తగిన గుర్తింపు పొందాలని ఆయన ఊహించారు.

జాతీయ క్రీడల 37వ ఎడిషన్ ముగింపు వేడుకను ఉద్దేశించి ప్రసంగించిన ఉపాధ్యక్షుడు, క్రీడల పట్ల తల్లిదండ్రుల దృక్పథంలో ఒక నమూనా మార్పును ప్రతిబింబించారు. ''పిల్లలు క్రీడలలో విస్తృతంగా పాల్గొనడం గురించి తల్లిదండ్రులు ఆందోళన చెందే రోజులు పోయాయి. మానవ ప్రతిభను వ్యక్తీకరించడానికి క్రీడలు అత్యంత ముఖ్యమైన మార్గంగా మారాయి" అని ఆయన పేర్కొన్నారు.

మన క్రీడాకారులకు మార్గనిర్దేశం చేయడంలో మరియు 2036లో ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నంలో కీలకపాత్ర పోషించిన జాతీయ నాయకత్వం పాత్రను ఉపరాష్ట్రపతి కూడా గుర్తించారు. గ్రామాల్లో స్టేడియంలను ప్రారంభించేందుకు దారితీసిన 'ఖేలో ఇండియా' కార్యక్రమాన్ని కూడా ఆయన అభినందించారు. . "భారతదేశం ఫిట్‌గా ఉంటేనే అది ముందుకు సాగుతుంది" అని ఉపరాష్ట్రపతి ఇంకా నొక్కి చెప్పారు.

క్రీడాకారుల ప్రయాణంలో కోచ్‌ల కీలక పాత్రను నొక్కి చెబుతూ, వారిని "ద్రోణాచార్యులు" అని సూచిస్తూ, మన కోచింగ్‌ను అందుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఉపరాష్ట్రపతి హైలైట్ చేశారు.

'అమృత్ కాల్'ను 'గౌరవ్ కాల్'గా అభివర్ణించిన ఉపరాష్ట్రపతి, భారతదేశ అంతరిక్ష విజయాలపై ప్రపంచం ఆశ్చర్యపోతున్న విషయాన్ని ఎత్తిచూపారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3ని విజయవంతంగా ల్యాండ్ చేసిన తొలి దేశంగా భారత్ అవతరించిన చారిత్రక ఘట్టాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు.

2022లో దేశం ఐదవ అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థ హోదాను సాధించిందని పేర్కొంటూ, భారత దేశం యొక్క గొప్ప ఆర్థిక పురోగతిని శ్రీ ధంఖర్ హైలైట్ చేశారు.

మస్కట్ ఆఫ్ నేషనల్ గేమ్స్-మోగా, భారతీయ బైసన్ గురించి ప్రస్తావిస్తూ, ఉపాధ్యక్షుడు, ఇది ఎప్పుడూ తన అడుగులు వేయకుండా, ఎప్పుడూ ముందుకు వెళ్లే లక్షణాలను సూచిస్తుందని అన్నారు. "ప్రతి క్రీడాకారుడు నేర్చుకోవడానికి" ఈ లక్షణాలు చాలా అవసరమని అతను నొక్కి చెప్పాడు.మహిళా సాధికారత యొక్క ప్రాముఖ్యతను గుర్తించిన ఉపరాష్ట్రపతి, మహిళలు గణనీయమైన పతకాలను గెలుచుకున్నందుకు ప్రశంసించారు. 30 ఏళ్ల తర్వాత మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించడంపై ఆయన ప్రశంసించారు.వైస్ ప్రెసిడెంట్ పరిశ్రమ మరియు ప్రైవేట్ రంగం క్రీడాకారులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు, వారి మద్దతు "దేశానికి గొప్ప న్యాయం చేస్తుంది" అని పేర్కొంది.ఈవెంట్ సందర్భంగా, వైస్ ప్రెసిడెంట్ ప్రతిభ కనబరిచిన క్రీడా కారులకు పతకాలను అందించారు మరియు జాతీయ క్రీడలు - 2023 విజయవంతంగా నిర్వహించడం కోసం టీమ్ ఆఫీసర్లు మరియు గోవా పరిపాలనకు సౌకర్యాలు కల్పించారు.గౌరవనీయులైన ఓడరేవుల శాఖ సహాయ మంత్రి శ్రీ శ్రీపాద్ నాయక్, గౌరవనీయులైన గోవా గవర్నర్ శ్రీ పి.ఎస్. శ్రీధరన్ పిళ్లై, గౌరవనీయులైన గోవా ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్, డా. పి.టి. ఉష, పార్లమెంట్ సభ్యురాలు మరియు భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు, శ్రీ గోవింద్ గౌడ్, గౌరవనీయులైన క్రీడా మంత్రి, గోవా ప్రభుత్వం మరియు ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

పోలీస్ ఫైరింగ్ రేంజ్ స్థల పనులను పరిశీలన చేసిన జిల్లా ఎస్పీ ఎస్వీ.మాధవ్ రెడ్డి

అమరావతి, నవంబర్ 10:బుక్కపట్నం -ముదిగుబ్బ ప్రధాన రహదారి లో బుచ్చయ్య గారిపల్లి గ్రామ సమీపంలో పోలీస్ శాఖకు చెందిన స్థలంలో జరుగుతున్న పనులను, ఫైరింగ్ రేంజ్ నిమిత్తం శుక్రవారం, జిల్లా ఎస్పీ ఎస్వీ.మాధవ్ రెడ్డి పరిశీలించారు. నూతనంగా ఏర్పడిన శ్రీ సత్యసాయి జిల్లాలో పోలీస్ శాఖ కి ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు లో బాగంగా బ్రిటిష్ కాలంలోనే పోలీస్ కార్యకలాపాల అవసరనిమిత్తం పోలీస్ శాఖకి కేటాయించిన నాలుగు ఎకరాల 40 సెంట్లు స్థలాన్ని ఎస్పీ పరిశీలించారు.పనులు జరుగుతున్న ప్రాంతాన్ని పోలీస్ అధికారులతో పర్యటించి ఏ విధంగా పనులు జరుగుతున్నాయి అనే విషయాన్ని అధికారుల ద్వారా ఎస్పీ తెలుసుకున్నారు. ఈనెల ఆఖరిలోపు పనులు పూర్తి చేయాలని ఎస్పీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో, పుట్టపర్తి డిఎస్పి వాసుదేవన్, పాటు ఎ ఆర్ డి.ఎస్.పి జెడ్.విజయ్ కుమార్ , ఎఆర్ అడ్మిన్ ఆర్ లు టైటాస్ , రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ లు నరసింహులు, విజయ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రెండో స్థానంలో తెలంగాణ ఫింగర్ ప్రింట్ బ్యూరో దర్యాప్తు

ఖమ్మం, నవంబర్ 10:(నేటినిజం ప్రతినిధి): వేలిముద్రల ఆధారంగా పరిష్కరించిన అత్యుత్తమ కేసులలో జాతీయస్థాయిలో రెండో స్థానంలో తెలంగాణ ఫింగర్ ప్రింట్ బ్యూరో దర్యాప్తు చేసిన ఖమ్మం జిల్లాకు చెందిన కేసు నిలవడం గొప్ప ఘనత అని పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ అన్నారు. ఢిల్లీలో ఇటీవల నిర్వహించిన ఫింగర్ ప్రింట్ బ్యూరోల డైరెక్టర్ల 24వ సదస్సులో వేలిముద్రల నైపుణ్యం గుర్తింపునకు జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్సిఆర్బి) ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో (సిఫీపీబి) జాతీయస్థాయిలో నిర్వహించిన పరీక్షలో కీలకపాత్ర పోషించిన ఖమ్మం ఫింగర్ ప్రింట్ బ్యూరో సెకండ్ ర్యాంక్ కైవసం చేసుకోవడంతో ఇన్స్పెక్టర్ నరేష్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు. కేసుల దర్యాప్తులో ఫింగర్ ప్రింట్ టెక్నాలజీని వాడడంలో ఖమ్మం ఫింగర్ ప్రింట్ బ్యూరో విభాగం అత్యుత్తమ పనితీరుతో 2020లో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అజయ్ తండా గ్రామంలో దంపతులకు మత్తు మందు కలిపిన ప్రసాదం ఇచ్చి.. ఇంట్లోని నగదు, విలువైన వస్తువులు చోరీ చేసి ప్రాణాలు తీసిన ఘటనలో కేసు దర్యాప్తులో భాగంగా ఫింగర్ ప్రింట్ బ్యూరో ఇన్స్పెక్టర్ బి. నరేశ్ ఎంతో శాస్త్రీయంగా సేకరించిన వేలిముద్రలు..నిందితుడు యోగిందరున్ను గుర్తించడంలో కీలకంగా మారాయి. ఈ కేసులో నిందితుడికి కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధించడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఢిల్లీలో ప్రారంభమైన ఈ కఠినమైన మూడు రోజుల పరీక్షలో 24 వేర్వేరు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫింగర్ ప్రింట్ బ్యూరోల నుండి మొత్తం 112మంది వ్యక్తులు పరీక్షలో పాల్గొన్నారు.

ఐదేళ్లలో అంబర్‌పేటను అద్దం పేటలా తీర్చిదిద్దుతా

- నామినేషన్ ర్యాలీలో అంబర్ పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్

హైదరాబాద్ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్):అంబర్ పేటలో వందలాది కోట్ల అభివృద్ధి పనులు చేసి ప్రజా సంక్షేమం కొరకు నిరంతరం పనిచేసిన తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని అంబర్పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం అంబర్పేట్ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా ఆయన తన నామినేషన్ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాల తరబడి అభివృద్ధికి నోచుకోని అంబర్ పేట ప్రాంతాన్ని ఐదు సంవత్సరాల్లో అద్దంలా తీర్చిదిద్దానని ఫ్లై ఓవర్ల నిర్మాణం, దాదాపు అన్ని కాలనీల్లో రోడ్లు డ్రైనేజీ మౌలిక సదుపాయాల కల్పనతో నియోజకవర్గాన్ని దినదిన అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో 3,000 మందికి డబుల్ బెడ్ రూములు మంజూరు చేయించామని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ గృహలక్ష్మి దళిత బంధు వంటి పథకాలతో అర్హులైన వారి సంక్షేమానికి సహాయం చేశామని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను ఏ గల్లి లోకి, కాలనీల లోకి వెళ్లిన ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. ప్రజాభిమానంతో పక్కాగా మళ్లీ విజయం సాధిస్తానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బాగ్ లింగంపల్లి రాఘవేంద్ర స్వామి దేవస్థానం నుంచి ప్రారంభమైన ఈ నామినేషన్ ర్యాలీ ఫీవర్ హాస్పిటల్ తిలక్ నగర్ చే నెంబర్ చౌరస్తా నుండి అంబర్పేట ఆర్వో కార్యాలయం వరకు కొనసాగింది. నియోజకవర్గం నుండి తరలివచ్చిన గులాబీ శ్రేణులతో సందడి నెలకొంది. ఈ ర్యాలీలో తెలంగాణ సంస్కృతిలో భాగమైన డప్పు చప్పుళ్ళు పోతురాజుల విన్యాసాలు, బోనాలు పీర్లతో ర్యాలీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబర్పేట నియోజకవర్గం కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు అనుబంధ సంస్థల కార్యవర్గ సభ్యులు వివిధ బీసీ కుల సంఘాల నేతలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు

పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఐటీ దాడులు

ఖమ్మం నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లో ఐటీ దాడులు కొనసాగుతున్నాయి. ఉదయం 5 గంటల నుంచి ఐటీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యుల సిబ్బందిని విడివిడిగా ఉంచి ఐటీ అధికారులు విచారిస్తున్నారు. ఉదయం నుంచి కుటుంబ సభ్యులను ఐటీ అధికారులు కలుసుకోనివ్వలేదు. పొంగులేటి ఇంటికి మరో ఐటీ బృందం వచ్చి సోదాలు చేస్తోంది. పొంగులేటి ఇంటి ముందు ఆయన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన కొనసాగుతోంది. పొంగులేటి తనపై ఐటీ, ఈడీ దాడులు జరుగుతాయని ముందే చెప్పారు. పొంగులేటి ఇంటి ముందు కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఉపేందర్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. బాధిత ఉపేందర్ ముదిగొండ మండలం కట్కూరుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. బాధితుడిని అడ్డుకుని అతనిపై నేతలు నీళ్లు పోసి కాపాడారు. పొంగులేటి ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది.

భూగ్రహంపై జీవించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది-ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, నవంబర్ 10:మన జనాభాలోని ప్రాథమిక హక్కులు మరియు మానవ హక్కులను భూమ్మీద ఏ శక్తి కూడా హరించడం సాధ్యం కాదని భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధంఖర్ ఈరోజు నొక్కి చెప్పారు. ఎమర్జెన్సీని "చరిత్రలో చీకటి కాలం"గా అభివర్ణించిన ఆయన, ఆ కాలం నుండి నేర్చుకున్న పాఠాలను మోసుకెళ్లి ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ఈరోజు రాజ్‌భవన్‌లో గవర్నర్ రచించిన 200వ పుస్తకం "వామన్ వ్రక్ష కళ"ను విడుదల చేసిన శ్రీ ధంఖర్ గవర్నర్ యొక్క ముఖ్యమైన పాత్రను హైలైట్ చేశారు. "రాజ్యాంగాన్ని పరిరక్షించడం, పరిరక్షించడం మరియు పరిరక్షించడం" అని గవర్నర్ ప్రమాణం చేయడాన్ని నొక్కి చెప్పడం ద్వారా, దేశ ప్రజలకు సేవ చేస్తూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి అనుగుణంగా వ్యవహరించేలా చూసుకోవడంలో గవర్నర్ బాధ్యతను నొక్కి చెప్పారు. పుస్తకం యొక్క ఆవిష్కరణ సరైన సమయంలో వచ్చిందని, ప్రజలు వారి తీవ్రమైన జీవనశైలి మధ్య ఓదార్పు మరియు శాంతిని కనుగొనే మార్గాన్ని అందిస్తున్నారని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు. పుస్తకం "ప్రకృతితో కనెక్ట్ అవ్వడానికి ప్రశాంతమైన స్థలాన్ని" సృష్టిస్తుంది, అన్నారాయన. బోన్సాయ్ అనేది చైనా మరియు జపాన్‌లతో అనుబంధించబడిన సాధారణ నమ్మకానికి విరుద్ధంగా భారతదేశంలో ఉద్భవించిన ఒక కళారూపమని కూడా అతను పేర్కొన్నాడు. మూడు దశాబ్దాల ప్రయత్నాల తర్వాత నారీ శక్తి వందన అధినీయం చరిత్రలో ఒక 'అద్భుతమైన క్షణం' అని వర్ణిస్తూ, శ్రీ ధంఖర్ దాని విజయానికి దూరదృష్టి, అంకితభావం మరియు ఏకాభిప్రాయంతో నడిచే విధానమే కారణమన్నారు.

మానవులను "గ్రహం యొక్క ధరణికర్తలు"గా ప్రస్తావిస్తూ, ఉపాధ్యక్షుడు భూమి మానవుల కోసం మాత్రమే కాకుండా అన్ని జీవులకు భూమిపై జీవించే హక్కు ఉందని నొక్కిచెప్పారు. సహజ వనరుల యొక్క సరైన ఉపయోగం కోసం సమతుల్య తను సృష్టించడం యొక్క ప్రాముఖ్య తను నొక్కిచెప్పారు, నిర్ణయాలు ఆర్థిక సామర్థ్యం కంటే అవసరాలపై ఆధారపడి ఉండాలని నొక్కి చెప్పారు. స్వచ్ఛ భారత్ వంటి కార్యక్రమా లను అనుసరించి దేశంలోని బీచ్‌లలో గణనీయమైన మార్పు చోటుచేసు కుందని ఉపరాష్ట్రపతి గుర్తించారు. పరిశుభ్రమైన వాతావరణం వైపు ఈ మార్పు "మానవులకు ఓదార్పు దృశ్యాన్ని అందిస్తుంది మరియు పర్యావరణ వ్యవస్థను జాగ్రత్తగా చూసుకుంటుంది'' అని ఆయన చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఈ మార్పులు ఈ సహజ ప్రదేశాల యొక్క సహజమైన అందాన్ని కాపాడటానికి దారితీస్తాయని అన్నారు.

ప్రపంచంలోనే తొలిసారిగా చికున్‌గున్యా వైరస్‌కు వ్యాక్సిన్..

-ఆమోదించిన అమెరికా

వాషింగ్టన్ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: చికున్‌గున్యాతో (జ్వరాలు, కీళ్ల నొప్పులతో బాధపడే వారికి త్వరలో ఉపశమనం లభించనుంది. ప్రపంచంలోనే మొదటిసారిగా యూరప్‌కు చెందిన వాల్నేవా అనే కంపెనీ చికున్‌గున్యా వైరస్ వ్యాప్తికి అడ్డుకట్టవేసేలా వ్యాక్సిన్‌ను తయారు చేసింది. ఈ టీకా వాడకానికి అమెరికా ఆరోగ్య సంస్థ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఆమోదించింది. దోమల ద్వారా వ్యాపించే వైరస్‌ను ఈ టీకా ద్వారా అడ్డుకోవచ్చని ఎఫ్‌డీఏ అధికారులు చెప్పారు. 18 ఏండ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు దీనిని ఉపయోగించవచ్చని వెల్లడించారు. వైరస్ ప్రబలుతున్న దేశాల ప్రజలకు ఈ వ్యాక్సిన్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. లిక్స్‌చిక్ పేరుతో ఈ వ్యాక్సిన్‌ను విక్రయించనున్నారు. జ్వరం, తీవ్రమైన కీళ్ల నొప్పులను కలిగించే చికున్‌గున్యా ఆఫ్రికా, ఆగ్నేయాసియా, అమెరికాలోని ఉష్ణమండల ప్రాంతాలలో ఎక్కువగా వ్యాపిస్తుంది. గత 15 ఏండ్లలో 5 మిలియన్లకుపైగా రోగులు ఈ వ్యాధి బారిన పడ్డారు. కాగా, ఈ వైరస్ కొత్త భౌగోళిక ప్రాంతాలకు వ్యాపించిందని, దీంతో అది ప్రపంచ వ్యాప్త వ్యాధిగా పేరొందిందని ఎఫ్‌డీఏ అధికారులు వెల్లడించారు. చికున్‌గున్యా వైరస్ ఇన్‌ఫెక్షన్ తీవ్రమైన వ్యాధి అని, ఇది దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని ఎఫ్‌డీ సీనియర్ అధికారి పీటర్ మార్క్స్ చెప్పారు. దీనివల్ల వృద్ధుల్లో ఎక్కువగా ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా ఉత్తర అమెరికాలో 3,500 మందిపై దీనిని పరీక్షించామని అధికారులు తెలిపారు. అయితే ఈ వ్యాక్సిన్ వల్ల తలనొప్పి, అలసట, కండరాలు, కీళ్ల నొప్పులు, జ్వరం, వికారం లాంటి సాధారణ దుష్ప్రభావాలు వెలుగుచూశాయని అధికారులు చెప్పారు. 1.6 శాతం మందిలో మాత్రమే తీవ్రమైన దుష్ప్రభాబాలు కనిపించాయని, మరో ఇద్దరు దవాఖానలో చేరాల్సి వచ్చిందని వెల్లడించారు.

విద్య, పరిశోధన, ఉత్పత్తులు మరియు సేవల ద్వారా ప్రపంచ స్థాయిలో ఆయుర్వేద వైద్య వ్యవస్థ ఫాబ్రిక్ : కేంద్ర ఆయుష్ మంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 10:విద్య, పరిశోధన, ఉత్పత్తులు మరియు సేవల ద్వారా ప్రపంచ స్థాయిలో ఆయుష్ మంత్రిత్వ శాఖ ఒక వ్యవస్థీకృత ఆయుర్వేద పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తోంది. హర్యానాలోని పంచకులలో ఎనిమిదో ఆయుర్వేద దినోత్సవ మహాపర్వ సందర్భంగా జరుగుతున్న సదస్సు ప్రారంభ సెషన్‌లో కేంద్ర ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడారు. ఆయుర్వేద వైద్యం వేల సంవత్సరాల నాటి సంస్కృతిలో భాగం మరియు ప్రాచీన కాలం నుండి భారతదేశంలోని సమాజం, విద్య, సేవ మరియు జీవనశైలిలో ఉంది.

ఇటీవల జరిగిన జి20 సమావేశంలో భారతదేశం 'వసుధైవ కుటుంబం' సందేశాన్ని సభ్య దేశాలకు అందించిందని, దీనికి అందరి ఆమోదం లభించిందని, ఉ20 డిక్లరేషన్ ద్వారా అపూర్వమైన విజయం సాధించామని శ్రీ సోనోవాల్ చెప్పారు. కొత్త ప్రయోగాలతో నిరంతరం ముందుకు సాగాలనే స్ఫూర్తి, అందులో ఆయుష్ అభివృద్ధి ఒకటి, భారతదేశాన్ని అభివృద్ధి చెందుతున్న దేశం నుండి ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చింది.

వ్యవసాయం, ఉద్యానవనం మరియు పశువైద్యానికి సంబంధించిన ఆయుర్వేద ఉత్పత్తులను వాణిజ్య పరంగా తయారు చేయడం ద్వారా యువత మరియు సామాన్య ప్రజలు విజయవంతమైన స్టార్టప్‌లను సృష్టించవచ్చు. ఇటువంటి స్టార్టప్‌ల ఏర్పాటు మరియు వృద్ధితో, భారతదేశ ఆర్థిక వ్యవస్థ స్వయం-ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మారడం ద్వారా బలోపేతం అవుతుంది.'ఆయుర్వేద దినోత్సవం' సందర్భంగా జరుగుతున్న సదస్సు ప్రారంభోత్సవానికి కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి శ్రీ ముంజ్‌పరా మహేంద్రభాయ్ కూడా ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. శ్రీ ముంజ్‌పరా మాట్లాడుతూ 'ఆరోగ్య' సేవను అభివృద్ధి చేయడం ప్రభుత్వ బాధ్యత అని మరియు ఆయుర్వేద వైద్యం యొక్క ప్రత్యేకత ఏమిటంటే ఆరోగ్యంగా ఉండటానికి ప్రజల భాగస్వామ్యాన్ని నొక్కి చెబుతుంది. ఆయుర్వేదాన్ని జీవనశైలిలో భాగం చేయడం ద్వారా ఆరోగ్య రంగంలో సేవలను మరింత బలోపేతం చేయవచ్చు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి పద్మశ్రీ వైద్య రాజేష్ కోటేచా మాట్లాడుతూ ఆయుర్వేదం కాలానికి, సంస్కృతికి అనుగుణంగా ముందుకు సాగే జ్ఞాన నిధి అని అన్నారు. ఈ రోజు మనం ఈ ఆయుర్వేద సంస్కృతిని ప్రజారోగ్యం యొక్క ప్రపంచ ఆలోచనతో ఎలా ముందుకు తీసుకెళ్ల గలమో చూడాలనే ఏకైక ఉద్దేశ్యంతో ఇక్కడకు వచ్చాము.

'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' అనే సందేశంతో ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర్వహించిన నెల రోజుల ప్రపంచ ప్రచారం నేటితో ముగిసింది. ప్రపంచం నలుమూలల నుండి కోట్లాది మంది ప్రజలు ఈ ప్రచారంలో చేరారు మరియు ఆయుర్వేదం ద్వారా మానవులు, జంతువులు, పర్యావరణం మరియు మొక్కలు ఎలా ఆరోగ్యంగా ఉండవచ్చో మరియు ప్రత్యేకమైన ఆయుర్వేద వ్యవస్థను ఎలా సృష్టించవచ్చో అర్థం చేసుకున్నారు.

సదస్సుతో పాటు ఎనిమిది రాష్ట్రాల జాతీయ ఆయుష్ మిషన్ (నామ్) 'ఆయుర్వేద మహాపర్వ' ఎక్స్‌పో, సమీక్షా సమావేశం కూడా నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆయుర్వేద ఉత్పత్తుల తయారీదారులు, స్టార్టప్‌లు మరియు ఆయుర్వేద నిపుణులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. జాతీయ ఆయుష్ మిషన్ (నామ్) సమావేశంలో మొత్తం ఎనిమిది రాష్ట్రాల పని మరియు కార్యకలాపాలను సమీక్షించారు మరియు ఆయుష్ మంత్రిత్వ శాఖ జాతీయ ఆయుష్ మిషన్‌ను విజయవంతం చేయాలని మరియు ప్రారంభోత్సవ వేడుకలోనే అన్ని రాష్ట్రాల ప్రతినిధులను కోరింది. ఆయుష్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి. కవితా గార్గ్ ఎనిమిది రాష్ట్రాల్లో వివిధ కార్యకలాపాలు మరియు ఆయుష్ మిషన్ పురోగతిపై సమీక్ష ప్రజెంటేషన్ ఇచ్చారు. సదస్సు లక్ష్యం మరియు పరిధిపై ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆయుర్వేద సలహాదారు వైద్య మనోజ్ నేసరి ప్రారంభ వ్యాఖ్యలు చేశారు. రేపు నవంబర్ 10న ధన్వంతరి దినోత్సవం సందర్భంగా పంచకుల ఇంద్రధనుష్ ఆడిటోరియంలో ఎనిమిదో ఆయుర్వేద దినోత్సవం ప్రధాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

వికలాంగుల యొక్క ప్రాముఖ్యత మరియు హక్కులను ప్రోత్సహించడానికి ముఖ్యమైన తీర్పులు

న్యూఢిల్లీ, నవంబర్ 10:దివ్యాంగుల (వికలాంగులు) పట్ల మన సమాజాన్ని గణనీయంగా ప్రభావితం చేయడానికి మరియు పెద్ద ఎత్తున వైఖరిని మార్చడానికి సిద్ధంగా ఉన్న రెండు మైలురాయి తీర్పులను వికలాంగుల వ్యక్తుల కోర్ట్ ఈ రోజు అందించింది.

కేసు నం. 14580/1101/2023: ఒక కీలకమైన తీర్పులో, దేశంలోని ఏ ప్రభుత్వ కార్యాలయమైనా, అది కేంద్ర, రాష్ట్ర లేదా స్థానిక ప్రభుత్వ స్థాయిలో అయినా, దివ్యాంగులకు అందుబాటులో లేని భవనాలు లేదా ప్రాంగణాల నుండి పనిచేయాలని కోర్టు ఆదేశించింది. వారి సేవలను తప్పనిసరిగా గ్రౌండ్ ఫ్లోర్‌కి లేదా అదే సదుపాయంలో ఉన్న మరొక యాక్సెస్ చేయగల ప్రదేశానికి మార్చాలి. ఈ నిర్ణయం వికలాంగులతో సహా పౌరులందరికీ ప్రభుత్వ సేవలకు సమానమైన ప్రాప్యతను నిర్ధారించే నిబద్ధతను నొక్కి చెబుతుంది.

కేసు నం. 14061/1141/2023: శ్రీలంక ఎయిర్‌లైన్స్ బెంగళూరు విమానాశ్రయంలో ఆటిజంతో బాధపడుతున్న తన కుమారుడి పట్ల అనభ్యంగా ప్రవర్తించినందుకు శ్రీమతి స్మృతి రాజేష్ చేసిన ఫిర్యాదుపై స్పందించిన న్యాయస్థానం సుయో మోటోగా విచారణ చేపట్టింది. ఎయిర్‌లైన్ ఉద్యోగులు మరియు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఆఉఅం) వైకల్యాలున్న వ్యక్తుల అవసరాల పట్ల అవగాహన మరియు సున్నితత్వం లోపాన్ని కోర్టు కనుగొన్నది. ఇంకా, శ్రీలంక ఎయిర్‌లైన్స్ పాలనీ, విమానంలో ఎక్కే ముందు ఎంపిక చేసిన వికలాంగులకు మెడికల్ క్లియరెన్స్ అవసరమైతే, గ్లోబల్ సివిల్ ఏవియేషన్ అవసరాలకు విరుద్ధంగా ఉందని కోర్టు హైలైట్ చేసింది.

అదనంగా, సంబంధిత నియమాలు మరియు సూచనలతో పాటు ప్రత్యేకంగా సెక్షన్లు 40 మరియు 41లో వివరించిన వికలాంగుల హక్కుల చట్టం 2016లోని నిబంధనలను అమలు చేయడానికి భారతీయ లేదా విదేశీ విమానయాన సంస్థలు అన్నింటికి బాధ్యత వహిస్తాయని కోర్టు నొక్కి చెప్పింది. వికలాంగుల హక్కులు మరియు గౌరవం రక్షించబడటానికి చట్టం యొక్క అక్షరం మరియు ఆత్మ రెండింటికి కట్టుబడి ఉండటం యొక్క ప్రాముఖ్యతను ఇది నొక్కి చెబుతుంది.

ఈ రెండు తీర్పులు భారతదేశంలోని దివ్యాంగుల హక్కులను పరిరక్షించడం మరియు కలుపుకొనిపోవడాన్ని ప్రోత్సహించే దిశగా ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తాయి. అందరికీ మరింత అందుబాటులో ఉండే మరియు సమానమైన సమాజాన్ని సృష్టించడానికి వికలాంగుల ప్రధాన కమిషనర్ యొక్క నిబద్ధతను ఈ నిర్ణయాలు ప్రతిబింబిస్తాయి.

భారతదేశ యువతను శక్తివంతం చేయడం కోసం శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అవగాహన ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబర్ 10:ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ కాన్పూర్ ఈ రోజు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాన్పూర్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ మరియు డస్సాల్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ సర్వీసెస్ ఇండియా లతో 3 కీలక భాగస్వామ్యాలను ప్రకటించింది, ఈ రోజు, నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ యొక్క లక్ష్యాలకు అనుగుణంగా మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ , ఇది ఉత్తరప్రదేశ్‌లోని డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌కు మద్దతు ఇవ్వడానికి ప్రత్యేకించి ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగానికి స్థానిక యువతను శక్తివంతం చేయడం మరియు సిద్ధం చేయడం. న్యూఢిల్లీలో భారత ప్రభుత్వంలోని కేంద్ర విద్య మరియు నైపుణ్యాభివృద్ధి డ వ్యవస్థాపకత మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ గౌరవనీయమైన సమక్షంలో ఈ అవగాహన ఒప్పందాలు మార్చుకున్నారు.

భాగస్వామ్యాలు యువత సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించాయి, ప్రత్యేకించి ఉత్తరప్రదేశ్‌లోని వారికి ఏవియేషన్ మరియు డిఫెన్స్ రంగాలలో కొత్త-వయస్సు కోర్సులలో నాణ్యమైన మాడ్యూల్స్‌కు ప్రాప్యతను అందిస్తోంది.

జాతీయ విద్యా విధానం (ఔఇఖ) 2020 కింద ఊహించిన విధంగా, ఎఐ కాన్పూర్ సామర్థ్యాలను పెంపొందించడానికి విద్య, నైపుణ్యం మరియు ప్రముఖ పరిశ్రమల మధ్య సహకారాన్ని మేము చూస్తున్నాము. ఈ ఎఐలను సంభావితం చేయాలనే ఆలోచనను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వయంగా సింగపూర్‌లోని సాంకేతిక విద్యా సంస్థను సందర్శించారు, ఇది విద్యార్థులను ఉద్యోగాలు మరియు కెరీర్‌లో పురోగతికి సన్నద్ధం చేసే ప్రముఖ సంస్థల్లో ఒకటి. అదేవిధంగా, ప్రస్తుత నైపుణ్య పర్యావరణ వ్యవస్థలో శిక్షణా ప్రమాణాలను మెరుగుపరచడానికి దేశంలో ఎఐ లు స్థాపించబడుతున్నాయి.

ఈ సందర్భంగా శ్రీ ప్రధాన్ మాట్లాడుతూ, ఐఐటీ కాన్పూర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్, కాన్పూర్, హెచ్ఏఎల్ మరియు డస్సాల్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ సర్వీసెస్ ఇండియాల మధ్య సహకారం, నైపుణ్యాభివృద్ధి భవిష్యత్తును రూపొందించడంలో మరియు భారతదేశ యువతకు సాధికారత కల్పించడంలో ముఖ్యమైన అధ్యాయాన్ని సూచిస్తుంది. మొట్టమొదటిసారిగా ఎన్నడూ లేని విద్యాసంస్థ, నైపుణ్యం కలిగిన సంస్థ మరియు పరిశ్రమ కలిసి సర్టిఫికేట్ మరియు యువతకు భవిష్యత్తును అందించే ప్రయత్నాలను ఏకీకృతం చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

శ్రీ ప్రధాన్ ఇంకా మాట్లాడుతూ, ఈ సహకారంతో కూడిన భవిష్యత్ కోర్సులు మన దేశ యువత మరియు శ్రామికశక్తికి ప్రధానమంత్రి బహుమతి. ఈ సహకారం యుపి రక్షణ కారిడార్ నుండి ఉద్భవిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి అలాగే ఏరోస్పేస్, ఏవియేషన్ మరియు డిఫెన్స్ రంగాలలో నైపుణ్యం, నైపుణ్యం, ఉపాధి మరియు వ్యవస్థాపకత కోసం కొత్త అవకాశాలను సృష్టించడానికి మార్గం సుగమం చేస్తుంది.

ఈ భాగస్వామ్యాన్ని ప్రశంసిస్తూ, ఓఆఇ సెక్రటరీ శ్రీ అతుల్ కుమార్ తివారీ మాట్లాడుతూ, ఈ రోజు ఎఐ కాన్పూర్ కోసం మూడు అవగాహన ఒప్పందాలను మార్చుకోవడంతో ఎఐలలో సామర్థ్యాలను పెంపొందించుకున్నందున ఇది భారతదేశానికి ముఖ్యమైన రోజు అని అన్నారు. ఈ భాగస్వామ్యాలతో, యువతకు, ముఖ్యంగా ఉత్తరప్రదేశ్‌లోని వారికి బలమైన పునాదిని నిర్మించడానికి ఆధునిక శిక్షణా పద్ధతితో పాటు అత్యుత్తమ-తరగతి మౌలిక సదుపాయాల ఏర్పాటును వాటాదారులు ఊహించారు. ఎఐ కాన్పూర్, ఊంఒ మరియు ఆయాంజఒ ద్వారా కొత్త-యుగం కోర్సులు, రక్షణ మరియు విమానయాన రంగాలలో అధిక-నాణ్యత గల విద్యను అందించడంలో ప్రదర్శించిన నిబద్ధతతో ఎఐతో అనుబంధించబడిన యువ కేడర్ ఎంతో ప్రయోజనం పొందడం ఖాయం.

పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సీఎం జగన్

కడప, నవంబర్ 10:రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కడప జిల్లాలో పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ లో రూ. 1.75 కోట్లతో నిర్మించిన ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్, రూ.2.75 కోట్లతో నిర్మించిన జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ల ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పోలీసు అధికారులను సీఎం అభినందించారు. అనంతరం అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎన్. బి. అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎం. పి. వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, డి ఐ జి శెంథిల్ కుమార్, ఏస్ పి శిద్దార్థ్ కౌశల్, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి, ఎంపిటిసి గంగ రత్నమ్మ, జడ్పిటిసి రవి కుమార్, రెడ్డి, ఎంపిపి లక్ష్మీ గాయత్రి, ఇడుపులపాయ సర్పంచు నాగమ్మ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి

మహబూబ్‌నగర్, నవంబర్ 10: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నారాయణ పేట జిల్లా మక్తల్ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వాకిటి శ్రీహరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి మియాంక్ మిత్తాల్ కు ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేశారు. పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీగా తరలివచ్చారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, గీత సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగరాజ్ గౌడ్, లీగల్ సెల్ నాయకులు ఆడెం శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు గోలపల్లి నారాయణలతో కలిసి అభ్యర్థి నామినేషన్ దాఖలు చేశారు.

అనంతరం విలేకరులతో మాటాడుతూ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో బొందపెట్టడం ఖాయమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల ఆశీస్సులతో మక్తల్ లో గెలువబోతున్నామన్నారు. రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాబోతోందన్నారు. అంతకు ముందు పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయం శ్రీ నల్లజానమ్మ దేవాలయంలో అదేవిధంగా నాభిశిల (బొడ్రాయి)కి పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేసిన ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరిక

నల్గొండ, నవంబర్ 10: తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ చైర్మన్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మునుగోడు జెడ్పిటిసి సభ్యురాలు నారబోయిన స్వరూపారాణి రవి ముదిరాజ్, నాంపల్లి జెడ్పిటిసి ఏలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి, నాంపల్లి వైస్ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న, మునుగోడు వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్, మండ

ట్రాఫిక్ సిబ్బందికి బాడీ కెమెరాల అందజేత

సంగారెడ్డి, నవంబర్ 10: (నేటినిజం ప్రతినిధి):ట్రాఫిక్ సిబ్బంది రక్షణార్థమై జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పోలరైస్డ్ సన్ గ్లాసెస్, బాడిఓన్ కెమెరాలను అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ? జిల్లా పోలీస్ సిబ్బంది మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించడంలో ఈ పోలరైస్డ్ సన్ గ్లాసెస్ ఎంతగానో ఉపయోగపడతాయని, సిబ్బందిని ఎండా, వానల నుండి రక్షిస్తూ, సూర్య కిరణాలు నేరుగా కండ్లపై పడినా, ఈ సన్ గ్లాసెస్ దరించినందువలన చూపు క్లియర్ గా ఉంటుందన్నారు.

బాడీ ఓన్ కామెరాలు ధరించి వాహనదారుల ఫోటోలు ఆటోమేటిక్ క్యాప్చర్ చేయడం, వీడియోలు రికార్డ్ చేయడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి, పటాన్ చెర్వు ట్రాఫిక్ పోలీసు స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న 60మంది సిబ్బందికి పోలరైస్డ్ సన్ గ్లాసెస్, బాడీఓన్ కెమెరాలను అంధించడం జరిగిందన్నారు. వాహన దారులు, పాదచారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండి ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలను ఇచ్చినట్లైతే సంబంధిత తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డా.పి.అశోక్, యస్.బి ఇన్ స్పెక్టర్ శివలింగం, సంగారెడ్డి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ నాగరాజు, ఆర్.ఐ.రాజశేకర్ రెడ్డి, ఆర్.యస్.ఐ. మహేశ్వర్ రెడ్డి, సంగారెడ్డి, పటాన్ చెర్వు సిబ్బంది ఉన్నారు.

దండారి ఉత్సవాల్లో కోలాటం ఆడిన అభ్యర్థి జాన్సన్ నాయక్

ఆదిలాబాద్, నవంబర్ 10: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం లోని కొలంగూడలో శుక్రవారం జరిగిన దండారి ఉత్సవాల్లో ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ దండారి వేడుకల్లో పాల్గొన్నారు. వారి ఆశీర్వాదం తీసుకున్నారు. వేడుకల్లో దండారి కోలాటం ఆటల్లో పాల్గొని కోలాటం ఆటలు ఆడారు.

దండారి ఎత్మాసురు దేవతలకు పూజలు చేశారు. ఈ వేడుకల్లో ఉట్నూర్ ఎంపీపీ వంద్రా జయవంతరావు, వైస్ఎంపీపీ దావులే బాలాజీ, పార్టీ అధ్యక్షులు కందుకూరి రమేష్, లక్కారం మాజీ సర్పంచ్ మరసుకొల తిరుపతి, బీఆర్ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసండ్ల ప్రభాకర్, రాజ్ కుమార్, జవ్వాజి అన్సారి, కాటం రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, పాల్గొన్నారు.

భారతీయ రైల్వే ప్రత్యేక ప్రచారం 3.0 విజయవంతంగా అమలు

న్యూఢిల్లీ, నవంబర్ 10:ప్రచారంలో 2.88 లక్షలకు పైగా ప్రజా ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి

రికార్డింగ్ మరియు కలుపు తీయడం కోసం 1.70 లక్షలకు పైగా ఫైళ్లను సమీక్షించారు

గౌరవనీయులైన ప్రధానమంత్రి దృష్టితో స్ఫూర్తి పొంది, భారత ప్రభుత్వం ప్రత్యేక ప్రచార 3.0ని ప్రారంభించింది, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించింది, పబ్లిక్ విషయాలపై పెండింగ్‌ను తగ్గించడం మరియు పని ప్రదేశాలలో పని-సంస్కృతిని మెరుగుపరచడం.

పైన పేర్కొన్న చొరవలో భాగంగా 02.10.2023 నుండి 31.10.2023 వరకు భారతీయ రైల్వేలలో ప్రత్యేక ప్రచారం 3.0 పరిశుభ్రత మరియు సుపరిపాలనను మరింతగా ప్రోత్సహించడానికి పెరిగిన ఉత్సాహంతో మరియు విస్తృత లక్ష్యాలతో ప్రారంభించబడింది.

భారతీయ రైల్వేలో ఈ ప్రచారం భారీ విజయాన్ని సాధించింది. ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ స్థాయిలలో నోడల్

అధికారులను భారతీయ రైల్వేలు దేశవ్యాప్తంగా విస్తరించేందుకు నామినేట్ చేయబడ్డాయి. పని ప్రదేశాలలో పరిశుభ్రతను సాధించడంలో మరియు పెండింగ్‌లో ఉన్న విషయాలను పారవేయడంలో పై నుండి క్రింది వరకు ఉన్న ఉద్యోగు లందరూ చురుకుగా పాల్గొన్నారు. అన్ని నోడల్ అధికారులు మరియు ఉద్యోగుల అలుపెరగని కృషి కారణం గానే రైల్వేలు అనేక పరామితులలో దాదాపు 100% లక్ష్యాలను సాధిం చగలి గాయి.ప్రచారం సందర్భంగా, జోనల్ కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు, ఖూజలు, ఖజలు, శిక్షణా సంస్థలు, రైల్వే వర్క్‌షాప్‌లు మరియు స్టేషన్‌లతో సహా మొత్తం భారతీయ రైల్వేలలో 23,672 పరిశుభ్రత ప్రచారాలు నిర్వహించబడ్డాయి. కార్యాలయాలు మరియు కార్యాల యాల్లో స్క్రాప్ పారవేయడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించబడింది, దీని ఫలితంగా 11.80 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని ఖాళీ చేయడంతోపాటు రూ. 224.95 కోట్లు (సుమారుగా).

ఇది కాకుండా, ప్రచారంలో 2.8 లక్షలకు పైగా ప్రజా ఫిర్యాదులు పరిష్కరించబడ్డాయి. రికార్డింగ్ మరియు కలుపు తీయడం కోసం 1.70 లక్షలకు పైగా ఫైళ్లను సమీక్షించగా, చివరకు 1.00 లక్షలకు పైగా నమోదు చేయబడ్డాయి.రైల్వే తన ప్రయత్నాలను హైలైట్ చేయడానికి సోషల్ మీడియా (ట్విట్టర్, ఫేస్‌బుక్ మొదలైనవి) మరియు ఇతర ప్లాట్‌ఫారమ్‌లను చురుగ్గా ఉపయోగిస్తోంది మరియు స్వచ్ఛత ప్రచారం యొక్క ఆదర్శాల పట్ల సాధారణంగా ఉద్యోగులు మరియు ప్రజలను ప్రేరేపించింది. రైల్వేల యొక్క వివిధ హ్యాండిల్స్ నుండి 6900 కంటే ఎక్కువ సోషల్ మీడియా పోస్టులు పోస్ట్ చేయబడ్డాయి మరియు ప్రచార కాలంలో రైల్వేస్ ద్వారా 114 పత్రికా ప్రకటనలు ప్రచురించబడ్డాయి.

ఖమ్మంలో.. మంత్రి పువ్వాడ నామినేషన్..!

ఖమ్మం, నవంబర్ 10:రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఇవాళ ఖమ్మంలో తన నామినేషన్ దాఖలు చేశారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎన్నికల అధికారిగా ఉన్న కమిషనర్ ఆదర్శ సురభికి నామినేషన్ పత్రాలు అందించారు. అంతకు ముందు మంత్రి పువ్వాడ దంపతులు ఖమ్మం వీడీఓస్ కాలనీలోని శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయం, ఎన్ఎస్పీ క్యాంపులోని శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి దేవాలయం, ఎన్ఎస్టీ రోడ్ లోని స్తంబాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయం, త్రీటౌన్ లోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం, తుమ్మలగడ్డలోని శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

నామినేషన్ పత్రాలు దాఖలు సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఆర్ జేసీ కృష్ణ, కె.వి రత్నం, జహీర్ అలీ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, వైశ్య ప్రముఖులు, భద్రాద్రి బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్పర్సన్ దోరేపల్లి శ్వేత, బానోత్ చంద్రావతి, పారా నాగే శ్వరరావు, ఎండీ ఖమర్, పలు సామా జిక వర్గాల ప్రముఖులు, ప్రజా ప్రతిని ధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా పైల శేఖర్ రెడ్డి నామినేషన్

- అధిక సంఖ్యలో వడాయిగూడెం గ్రామస్తులు

యదాద్రి భువనగిరి నవంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);భువనగిరి నియోజకవర్గం బీ ఆర్ఎస్ అభ్యర్థిగా ఈరోజు శాసనసభ్యుడు పైల శేఖర్ రెడ్డి ఈరోజు తన నామినేషన్ దాఖలు చేశారు.భువనగిరి పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల నుండి మండల కేంద్రాల నుంచి టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గులాబీ శ్రేణులన్నీ బోనగిరి పట్టణానికి చేరుకోవడంతో పట్టణమంతా గులాబీమయం అయింది. భువనగిరి పట్టణానికి అతి సమీపంలో ఉన్న వడాయి గూడెం గ్రామం నుండి గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పట్టణానికి తరలి వెళ్లారు. ఉత్సాహంగా నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. తమ గ్రామ అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్న పైల శేఖర్ రెడ్డి గారికి తమ గ్రామం నుండి అత్యధిక మెజారిటీ రావడానికి తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ తెలిపారు

కేసీఆర్ అవినీతి పాలనకు అంతం తథ్యం..

- బిజెపి ప్రచార కమిటీ చైర్మన్ ఈటల

నిజామాబాద్, నవంబర్ 10:నిజామాబాద్ జిల్లాలోని అన్ని

నియోజకవర్గాల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయమని, కేసిఆర్ అవినీతి పాలనకు అంతం తప్పదని ఎన్నికల్లో ప్రజలే గుణ పాఠం చెబుతారని బిజెపి ప్రచార కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ అన్నారు.

నిజామాబాద్ జిల్లాలో బిజెపి అత్యధిక సీట్లను సాధిస్తుందన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ గ్రామీణ నిజామాబాద్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దినేష్ కులాచారి, ఈటల రాజేందర్ లతో కలిసి నామి నేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు.

నామినేషన్ వేసినా అనంతరం విలేకరులతో ఈటల మాట్లా డుతూ బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాలని మోడీ ప్రకటిం చిన తర్వాత 52 శాతం ఉన్న బీసీలు అందరి సంఘటితమై మన ఓట్లు మనకే వేసుకొని బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో ఈ సంకల్పం బలంగా కనబడుతుంది అన్నారు. ఏ పార్టీ గెలవాలన్నా ఆ పార్టీ బ్రతికి బట్ట కట్టాలన్న బీసీల ఓట్లే కీలకమని అన్నారు.

ఇన్ని ఏళ్ళు మా ఓట్లు వేసుకుని పరిపాలించిన పార్టీలు మా జాతుల పట్ల మా కులాల పట్ల వ్యవహరించిన తీరు అర్థమ వుతుందని అన్నారు. మా ఓట్లతో మీకు లబ్ది జరిగిందో, మీ ఓట్లతో మాకు లబ్ది జరిగిందో రానున్న ఎలక్షన్ లో 52 శాతం ఉన్న బీసీలు ,ఎస్సీ ఎస్టీలు సంఘటితమై మీకు బుద్ధి చెప్తారని బీసీని ముఖ్య మంత్రిని తప్పకుండా చేసుకుం టామని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నిజామాబాద్ వచ్చి పసుపు బోర్డ్ అనౌన్స్ చేసిన తరువాత నిజామాబాద్ లోని అన్ని నియోజక వర్గాలలో ఉన్న రైతాంగం మొత్తం బీ జే పీ వైపు మళ్లీందని బావిస్తు న్నామ ని అన్నారు.కాంగ్రెస్ 40 ఏళ్ల పరిపాలించిప్పటికి ఒక్కనాడు కూడా 52 శాతంగా ఉన్న మా జాతుల పట్ల కనీసం గౌరవం గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు బసవ లక్ష్మి నరసయ్య, రూరల్ నియోజ కవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యుఎస్ డిఫెన్స్ సెక్రటరీ విస్తృత రక్షణ & వ్యూహాత్మక అంశాలపై చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 10:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నవంబర్ 10, 2023న న్యూ ఢిల్లీలో జూ డిఫెన్స్ సెక్రటరీ మిస్టర్ లాయిడ్ ఆస్టిన్‌తో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించారు. ఇద్దరు మంత్రులు విస్తృతమైన రక్షణ మరియు వ్యూహాత్మక అంశాలపై సమగ్రంగా చర్చించారు. డిఫెన్స్ పారిశ్రామిక సహకారాన్ని పెంపొందించడం మరియు రక్షణ వ్యవస్థలను సహ-అభివృద్ధి చేయడానికి మరియు సహ-ఉత్పత్తి చేయడానికి రెండు వైపుల నుండి రక్షణ పరిశ్రమలను పొందడంపై ప్రత్యేక దృష్టి ఉంది.

కీలకమైన ప్రాంతాల్లో ఉమ్మడి పరిశోధనలతో తమ రక్షణ సాంకేతిక సహకారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రులు మార్గాలు మరియు మార్గాలను అన్వేషించారు. ఈ సంవత్సరం జూన్‌లో ప్రారంభించబడిన భారతదేశం-యుఎస్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ ఎకోసిస్టమ్, ఎజెఆజూ-చీ పురోగతిని వారు సమీక్షించారు మరియు భారతదేశం మరియు యుఎస్ ప్రభుత్వాలు, వ్యాపారాలు మరియు విద్యాసంస్థల మధ్య వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్యం మరియు రక్షణ పారిశ్రామిక సహకారాన్ని విస్తరించడం లక్ష్యంగా చేసుకున్నారు.

బ్రహ్మోయిన్‌లో ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న బహుళ పక్ష నిర్మాణమైన కంబైన్డ్ మారిటైమ్ ఫోర్సెస్‌లో పూర్తి సభ్యత్వానికి ఎలివేట్ చేయాలనే భారతదేశ నిర్ణయాన్ని సెక్రటరీ ఆస్టిన్ స్వాగతించారు.

యుఎస్ డిఫెన్స్ POW MIA అకౌంటింగ్ ఏజెన్సీ మిషన్‌లో భాగంగా అస్సాంలో స్వాధీనం చేసుకున్న కొన్ని వస్తువులను రక్షా మంత్రి ప్రతీకాత్మకంగా సెక్రటరీ ఆస్టిన్‌కి అందజేశారు. ఈ వస్తువులలో పారాచూట్ భాగాలు, యూనిఫాం మరియు రెండవ ప్రపంచ యుద్ధ కాలం నాటి జూ దళాలు ఉన్నాయి. మంత్రులు, ముగింపుకు ముందు, వారి బృందాల కోసం భవిష్యత్తులో ఉమ్మడి పని కోసం ఒక ఎజెండాను రూపొందించారు.

'స్వచ్ఛ దీపావళి శుభ్ దీపావళి'తో అనే నినాదంతో ప్రతిజ్ఞ చేద్దాం

న్యూఢిల్లీ, నవంబర్ 10:పండుగల సీజన్ సమీపిస్తున్నందున, స్వచ్ఛతా అనేది నేతృత్వం లోని 'స్వచ్ఛ్ దీపావళి శుభ్ దీపావళి' కార్యక్రమంతో దృష్టిలో పడుతోంది, దీపావళిని పరిశుభ్రంగా మరియు ఆకుపచ్చగా జరుపుకోవాలని పౌరులను కోరుతున్న దేశవ్యాప్త ప్రచారం. షాపింగ్ మాల్స్‌లో నవీ ముంబై ప్రారంభించిన సెల్ఫీ ప్రచారంలో చురుగ్గా పాల్గొంటూ నవీ ముంబైకర్లు ఈ ఉద్యమాన్ని హృదయపూర్వకంగా స్వీకరిస్తున్నారు. ఈ ప్రత్యేకమైన చొరవ దుకాణదారులను మాల్స్‌ను సందర్శించడానికి ఆకర్షిస్తోంది. స్వచ్ఛ్ భారత్ మిషన్- అర్బన్ 2.0 కింద స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి ప్రచారంలో భాగంగా, స్వచ్ఛ్ దీపావళి సిగ్నేచర్ క్యాంపెయిన్‌కు సైన్ అప్ చేయడానికి దుకాణదారులను ప్రోత్సహిస్తున్నారు. మాల్‌లోని సెల్ఫీ పాయింట్‌ల వద్ద స్వచ్ఛ దీపావళి సెల్ఫీ ద్వారా పర్యావరణ స్పృహ మరియు పరిశుభ్రమైన దీపావళిని జరుపుకోవడానికి వారు తమ నిబద్ధతను ప్రదర్శించవచ్చు. నవీ ముంబై మునిసిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ దీపావళి సిగ్నేచర్ క్యాంపెయిన్ కోసం సైన్ అప్ చేసిన పౌరులకు షాపింగ్ కోసం తగ్గింపు కూపన్‌లతో రివార్డ్‌లను అందజేస్తోంది, ఇది మార్పును ఎంచుకునే వారికి సానుకూల బలాన్ని అందిస్తుంది. స్వచ్ఛత పట్ల నిబద్ధతతో పౌరులను కలిగి ఉన్న మరియు పండుగ మూడ్‌ని పెంపొందించే ఒక ప్రత్యేకమైన చొరవ.

ఈ ప్రచారం స్వచ్ఛత కోసం జన ఆందోళనలో చురుకుగా పాల్గొనేలా వ్యక్తులను ప్రోత్సహించడమే కాకుండా స్వచ్ఛ దీపావళికి వారి అంకితభావానికి దృశ్యమానంగా కూడా ఉపయోగపడుతోంది. ఈ ప్రయత్నంలో నవీ ముంబైకర్లు ఏకం కావడంతో, స్వచ్ఛ దీపావళి 'శుభ్ దీపావళి' అనేది కేవలం ప్రచారం మాత్రమే కాకుండా పచ్చదనం, పరిశుభ్రమైన మరియు మరింత స్థిరమైన పండుగల సీజన్‌లో సామూహిక ఉద్యమంగా మారుతుంది.

అస్సాం యొక్క ప్రత్యేకమైన స్వచ్ఛ దీపావళి వేడుక 'ఆహారం నుండి వృథా'కు మార్గం సుగమం

న్యూఢిల్లీ, నవంబర్ 10:గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ భారత్ మిషన్-అర్బన్ దేశవ్యాప్తంగా 'స్వచ్ఛ దీపావళి, శుభ్ దీపావళి' ప్రచారాన్ని నిర్వహిస్తోంది. స్వచ్ఛ్ దీపావళి సిగ్నేచర్ ప్రచారానికి సైన్ అప్ చేయడం ద్వారా మరియు స్థానికంగా తయారు చేయబడిన ఉత్పత్తులను ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేయడం ద్వారా పర్యావరణ అనుకూలమైన దీపావళిని జరుపుకోవడంపై నగరాలు దృష్టి సారిస్తున్నాయి, ఖీఖీఖీ కేంద్రాలకు ఉపయోగించని, పాత వస్తువులను విరాళంగా ఇవ్వడం, పర్యావరణ అనుకూలమైన ప్లాస్టిక్ ప్రత్యామ్నాయాలను ఉపయోగించడం. ప్రచారం కింద, దీపావళి తర్వాత జరిగే వ్యర్థాలను నిర్వహించడానికి అస్సాం ఒక ప్రత్యేక చొరవ తీసుకుంది. సాంప్రదాయకంగా అస్సాంలో దీపావళి రోజున, ప్రజలు నివాస మరియు వాణిజ్య సంస్థల ద్వారాల వద్ద అరటి చెట్లు మరియు ఆకులపై మట్టి దీపాలను వెలిగిస్తారు.

దీనికి దీపావళి రాత్రి వాడిన అరటి చెట్టు కాడలు మరునటి రోజు పనికిరావు.దీపావళి తర్వాత చెత్తను తొలగించేందుకు అస్సాంలోని స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ బృందం ప్రత్యేక ప్రణాళికను రూపొందించింది. దీనిని నివారించడానికి, పట్టణ స్థానిక సంస్థ ద్వారా ఒక సాధారణ వ్యర్థాల నిర్వహణ ప్రక్రియను అవలంబించారు. దీపావళి తర్వాత పరిశుభ్రతను నిర్ధారించడానికి, అస్సాం 'వ్యర్థాన్ని ఆహారంగా' మార్చడానికి రూ॥ 3 సూత్రాన్ని స్వీకరించింది. సాంప్రదాయ దీపావళి వేడుకల తర్వాత మరుసటి రోజు ఉపయోగించకుండా వదిలే అరటి చెట్లు, కాండం మరియు ఆకులను ఏనుగులకు మేతగా ఉపయోగించడానికి పట్టణ స్థానిక సంస్థల చుట్టూ ఉన్న జాతీయ ఉద్యానవనాలకు అప్పగిస్తారు.

నమీపంలో జాతీయ ఉద్యానవనాలు లేని చోట, పౌరులు అరటి చెట్లను చిన్న ముక్కలుగా నరికి వాటిని పారవేయడం కోసం పట్టణ స్థానిక సంస్థలకు అప్పగిస్తారు. అక్కడి నుంచి మునిసిపల్ సిబ్బంది ఈ చెట్ల కాండాలను ఆవు షెల్టర్లు లేదా మధ్యలో ఉన్న 'వేస్ట్ టు కంపోస్ట్' గుంతలకు అప్పగిస్తారు. అటువంటి వ్యర్థాలను తొలగించడానికి, ఇప్పటికే వివిధ ప్రదేశాలలో 104 సెంట్రల్ కంపోస్ట్ పిట్‌లు మరియు 6000 దేశీయ కంపోస్ట్ పిట్‌లు ఉన్నాయి.

ఆహ్వానం

నిజాం వెంకటేశం స్మారక సాహిత్య పురస్కారాలు-2023

స్థలం: ఓపెన్ హాల్, బెల్వెడేర్ అపార్ట్‌మెంట్స్
పద్మారావు నగర్, సికింద్రాబాద్
తేది: 14 నవంబర్ 2023
సమయం: ఉదయం 11:00 గం॥ల నుంచి

సభ ప్రారంభకులు : డా॥ వింజమూరి సూర్యప్రకాశ్
నిర్వాహకులు : నిజాం మిత్రబృందం
నిజాం వెంకటేశం జీవిత పరిచయం : ఎ. గంగారెడ్డి
అవార్డు కమిటీ తరపున నాలుగు మాటలు : ఆడెపు లక్ష్మీపతి
అవార్డు గ్రహీతలు : డా॥ వి. త్రివేణి,
డా॥ ఎం. దేవేంద్ర
శ్రీ గోపగాని రవీందర్
శ్రీ గజ్జెల రామకృష్ణ
శ్రీ శిల్పి చంద్రశేఖర్
అవార్డు ప్రదానం : శ్రీమతి నిజాం మాధవి

అవార్డు గ్రహీతల స్పందన:
వందన సమర్పణ
- నిజాం మిత్ర బృందం

సెల్: 9849020242, 8331966987, 9701227207, 9440721577

ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్

ఆదిలాబాద్, నవంబర్ 10: అసెంబ్లీ ఎన్నికల విధుల నిర్వహణలో భాగంగా ఇవాళ మధ్యాహ్నం 1:30 గంటలకు ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఆర్డీఓ కార్యాలయాన్ని ఎన్నికల రాష్ట్ర జనరల్ అబ్జర్వర్ గోపాలకృష్ణన్ సందర్శించారు. ఆయనకు ఖానాపూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎల్ జీవాకర్ రెడ్డి పుష్పగుచ్చంతో సన్మానించి స్వాగతించారు.

రాష్ట్ర జనరల్ ఎన్నికల అబ్జర్వర్ నామినేషన్ల ప్రక్రియను అడిగి తెలుసుకుని పరిశీలించారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ వివరాల గురించి ఎన్నికల రిటర్నింగ్ అధికారితో చర్చించారు. అధికారి కార్యాలయం ఉట్నూర్ లో ఎన్నికల పనులను పరిశీలించారు. ప్రశాంతంగా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన కోరారు.

బీజేపీ రెబల్ అభ్యర్థిగా అందుగుల శ్రీనివాస్ నామినేషన్

ఆదిలాబాద్, నవంబర్ 10:భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అందుగుల శ్రీనివాస్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అనంతరం విలేఖరులు సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ టికెట్టు ఆశించి గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందిస్తున్నానని తెలిపారు.

నియోజకవర్గంలో అధికార పార్టీ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పోరాటం చేసిన పార్టీలో సముచిత స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జరుగబోయే ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో ఉండనున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి

-ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీకి సిద్ధం కావాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, నవంబర్ 10 (నేటినిజం ప్రతినిధి): ఎన్నికలకు సంబంధించి అన్ని విషయాలలో ఈసీఐ గైడ్లైన్స్ పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ శుక్రవారం తన క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో ఇ - రోల్, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్, పోస్టల్ బ్యాలెట్, ఫామ్ 12 ఆ, సి విజిల్, మార్క్డ్ కాపీ తయారీ, సువిధ పర్మిషన్స్ తదితర అంశాలపై సమీక్షించి, దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఆయా అధికారులు తప్పనిసరిగా భారత ఎన్నికల కమిషన్ నిబంధనలను పాటించాలన్నారు. సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, ఎన్నికల ప్రవర్తన నియమావళి(ఎంసిసి) ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికను అందజేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రారంభించాలని, ఓటరు జాబితా మార్క్డ్ కాపీ తయారీ పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ల స్క్రుటినీకి అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని

తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకుని చేయాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావివ్వరాదని సూచించారు. సువిధలో అనుమతులను నిర్ణీత సమయంలోగా ఇవ్వాలన్నారు.ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి తదితర బృందాలు అప్రమత్తంగా పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, సంబంధిత నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా 8000కుపైగా వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 10:ఎనిమిదవ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా కేంద్ర ఆయుష్ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ అణుశక్తి, పురుగుమందులు, విషపూరిత వాతావరణం ఉన్న ఈ కాలంలో ఆయుర్వేదం ఒక వరంలాంటిదని అన్నారు. నిరంతర ప్రయత్నాలతో, ఆయుష్ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా ఎనిమిది వేలకు పైగా వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఆయుష్ రంగం సేవలను మరింత బలోపేతం చేసేందుకు ఆయుష్ గ్రిడ్ ప్రాజెక్టును ప్రారంభించి, దానిని బలోపేతం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రతి సంవత్సరం ధన్వంతరి జయంతి నాడు ఆయుర్వేద దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా ఆయుర్వేద దినోత్సవం ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా పెరిగింది. ప్రపంచవ్యాప్త విస్తరణ కారణంగా ఔషధ మొక్కల పెంపకం అవసరం ప్రపంచవ్యాప్తంగా వేగంగా పెరుగుతోంది. ఈసారి ఎనిమిదవ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా, ఆయుర్వేద దినోత్సవం యొక్క మైక్రో వెబ్‌సైట్‌ను రూపొందించారు, దీనికి ప్రపంచం నలుమూలల నుండి సుమారు ఇరవై కోట్ల మంది మద్దతు లభించింది. శ్రీ సోనోవాల్ తన అధ్యక్ష ప్రసంగంలో, ఆయుర్వేద దినోత్సవం యొక్క గ్లోబల్ క్యాంపెయిన్ 'ఆయుర్వేదం ఫర్ వన్ హెల్త్' సందేశం మరియు ఉ-20 సమావేశం యొక్క గ్లోబల్ థీమ్ 'వసుధైవ కుటుంబం' ప్రపంచం మొత్తం చూస్తున్నంత చెరగని ముద్ర వేసింది.

కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన హర్యానా శాసనసభ స్పీకర్ శ్రీ జ్ఞాన్ చంద్ గుప్తా ఆయుష్ మంత్రిత్వ శాఖ దేశంలో మరియు ప్రపంచంలో ఆయుర్వేద దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుకుంటున్నందుకు ప్రశంసించారు మరియు ఆయుర్వేద అభివృద్ధికి హర్యానా ప్రభుత్వం చేస్తున్న కృషిని కూడా నొక్కి చెప్పారు.

ఆయుర్వేద దినోత్సవ వేడుకలకు హాజరైన కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి శ్రీ ముంజపర మహేంద్ర భాయ్ మాట్లాడుతూ, ఆయుర్వేద ఔషధాల పరమాణు లక్షణాలను అర్థం చేసుకోవడానికి IT, AIIMS మరియు CSIR వంటి సంస్థలు ఆయుష్‌తో చేతులు కలిపాయని అన్నారు. ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్) సహాయంతో దేశవ్యాప్తంగా ఉన్న ఔషధ మొక్కల మ్యాపింగ్ జరుగుతోంది. ఆయుర్వేదం కేవలం మానవ ఆరోగ్యానికే పరిమితం కాదని, దానికి సంబంధించిన వృక్షాయుర్వేదం, జంతు ఆయుర్వేదం వంటి ఇతర ప్రవాహాలు ఉన్నాయని, ఇవన్నీ కలిసి ఆరోగ్యకరమైన ఆయుర్వేద వాతావరణాన్ని సృష్టిస్తాయని శ్రీ మునజ్‌పరా అన్నారు. FSSAI ద్వారా ఆయుర్వేద ఆహార నియంత్రణ నోటిఫికేషన్ ఆయుష్‌కి పెద్ద విజయం.

ఈ సందర్భంగా ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి వైద్య రాజేష్ కోటేచా మాట్లాడుతూ.. ఎనిమిదో ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన మైక్రోసైట్ లో నమోదైన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 20 కోట్ల మంది ప్రజలు నెల రోజుల పాటు సాగిన ప్రచారానికి సహకరించారని తెలిపారు. మొత్తం 20 వేల కార్యకలాపాలలో. దాదాపు 17 లక్షల మంది పాల్గొన్నారు. మైక్రోసైట్ 102 దేశాలకు చేరుకుంది మరియు "రన్ ఫర్ ఆయుర్వేదం" 424 లోక్ వద్ద నిర్వహించబడింది.

హర్యానా అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. అనుపమ, అఖిల భారత ఆయుర్వేద మహాసమ్మేళన్ అధ్యక్షురాలు, పద్మభూషణ్ వైద్య త్రిగుణ జీ, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆయుర్వేద సలహాదారు వైద్య మనోజ్ నేప్రీ కూడా కార్యక్రమంలో ప్రసంగించారు. జైదీప్ మిశ్రా, ఆర్థిక సలహాదారు మరియు అదనపు కార్యదర్శి, కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ మరియు ఆయుష్ మంత్రిత్వ శాఖ, కవితా గార్గ్, ఆయుష్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, వైద్య జయంత్ దేవపూజారి, ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ కోసం నేషనల్ కౌన్సిల్ చైర్మన్ మరియు ప్రొఫెసర్ రబీ నారాయణ్, డైరెక్టర్ జనరల్, సెంట్రల్ ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ ఆయుర్వేద శాస్త్రాలు పాల్గొన్నారు. ఆచార్యులు, పలు ఆయుర్వేద విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు కూడా హాజరయ్యారు.జాతీయ ధన్వంతరి ఆయుర్వేద అవార్డుల కార్యక్రమంలో ఆయుర్వేద రంగంలో విశిష్ట సేవలందించిన వారికి జాతీయ ధన్వంతరి ఆయుర్వేద అవార్డులను ప్రకటించడం గమనార్హం. వైద్య ఆర్ఎం అవహద్, వైద్య పివి దమానియా, వైద్య ఎల్ మహదేవన్ శర్మలకు ఈ ప్రత్యేక సన్మానాలు లభించాయి.

ఆయుర్వేదంలోని సామూహిక సందేశాన్ని ప్రజా భాగస్వామ్యంతో ప్రజా ఉద్యమంగా మార్చి ప్రపంచ వేదికపై ఆయుర్వేదాన్ని ప్రతిష్ఠించాలనే సందేశంతో ఆయుర్వేద దినోత్సవం రెండు రోజుల కార్యక్రమం ముగిసింది.

కోడలిని చంపేశారు.. వివాహిత మృతి కేసులో వీడిన మిస్టరీ

అమరావతి, నవంబర్ 10: మండలంలోని కేశుపురం పంచాయితీ నీలాపు పుట్టుగ గ్రామంలో వివాహిత నీలాపు మీనాకుమారి (24) మృతి కేసులో మిస్టరీ వీడింది. ఆమె అత్తమామలే గొంతు నులిమి చంపేసినట్లు తేలింది. ఆ వివరాలను సిఐ ఈశ్వర చంద్ర ప్రసాద్, ఎస్సై కె.గోవింద రావు విలేకరులకు వివరాలు అందజేశారు. మీనా కుమారి భర్త నీలాపు మోహనరావు ఉపాధి రీత్యా పోలెండ్ లో వుంటున్నాడు. 2019లో వివాహం. నలుగురు సంతానం. అక్టోబర్ 7 రాత్రి ఆమె కడుపు నొప్పి తాళలేక ఆత్మహత్యకు పాల్పడిందని 8న ఆమె తల్లి పైల మోహిని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అనుమానాస్పద మృతిగా రూరల్ ఎస్సై రమేష్ కేసు నమోదు చేశారు. ఈనెల 8న విషయం బయట పడుతుందన్న భయంతో ఆమె అత్త మామలు నీలాపు అన్నపూర్ణ, నీలాపు జగ్గారావులు తామే హత్య చేసినట్లు వీఆర్వో శంకరరావు ఎదుట నేరం అంగీకరించినట్లు సిఐ తెలిపారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు ఈ కేసును ఇంఛార్జి ఎస్సై కె.గోవిందరావు మార్పు చేసినట్లు తెలిపారు. నిందితులు జగ్గారావు ఆమెను ఎడమ చేతితో గోడకు నెట్టి కుడి చేతితో గొంతు నులిమి చంపినట్లు, ఆ సమయంలో అత్త అన్నపూర్ణ కదలకుండా కాలిపై కూర్చున్నట్లు తమ విచారణలో అంగీకరించారని తెలిపారు.

అనంతరం వారి నమీవ బంధువు నీలాపు హేమరాజు సహకారంతో ఆమె ధరించిన డ్రెస్సు తొలగించి నైటీ వేసి సాక్ష్యాలను తారుమారు చేసే ప్రయత్నం చేశారని సిఐ వివరించారు. ఈ ముగ్గురిపై హత్య కేసు ఇప్పటికే నమోదు చేయగా, అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

మానవతా దృక్పదంతో స్పందించిన చాత్తద శ్రీ వైష్ణవ సంఘము సభ్యులు

-ఆర్థిక సహాయం అందక మృతి చెందిన సంతోష లక్ష్మి కుటుంబానికి ఆర్థిక సహాయం

నిజామాబాద్ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్)నిజామాబాద్ జిల్లా లోని నిరుపేద కుటుంబానికీ చెందిన చాత్తద శ్రీ వైష్ణవ సంఘము యొక్క సభ్యురాలు సంతోష లక్ష్మి అనారోగ్యనీ తో సరైన ఆర్థిక సహాయం అందక పోవటం కారణంగా ఈ నెల 4 న పరమపదించారు. ఇట్టి స్థితిలో చాత్తద శ్రీ వైష్ణవ సంఘము సబ్యులు మానవతా దృక్పదం తో స్పందించారు.ఆమె కుటుంబ సబ్యులకు ఆర్థిక సాయయాన్ని అందించారు. జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ మా.ఖ.సుదర్శన్ స్వామి ఆద్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ.స్. నారాయణ స్వామి మరియు జిల్లా కార్య వర్గ సభ్యులు శ్రీ.ం. చక్రపాణి, శ్రీ ఆ. వెంకట్ రాములు, నర్సింలు, ఎ. లింబద్రీ పీఆర్ఓ. గ్రామ పెద్దలు, వింజమూరి నరసింహా స్వామి గార్లు వారి కుటుంబాన్ని వారి స్వగృహం కాలూరు లో పరామర్శించి , జిల్లా సంఘము తరపున ఖీబ .5000/-, అధ్యక్షుల వారి వ్యక్తి గతంగా ఖీబ.2000/-,.. అందించగా, జిల్లా కార్య వర్గ సభ్యులు ఆ. వెంకట్ రాములు గారు వారి యొక్క ఆర్థిక స్థితి కి వెంటనే స్పందించి ఖీబ .5000/- రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. కేశవ్ కుమార్ గారి చేతుల మీదుగా అందించారు. ఈ మేరకు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ, జిల్లా నాయకులు వారి కుటుంబానికీ ఎల్ల వేళలా తోడుగా ఉంటుందని అన్నారు.

జగదీష్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్‌ను ఓడించేందుకే తనకు టిక్కెట్ ఇవ్వలేదు

-కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ పటేల్ రమేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

సూర్యాపేట నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ పటేల్ రమేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగదీష్ రెడ్డిని గెలిపించి కాంగ్రెస్‌ను ఓడించేందుకే తనకు టిక్కెట్ ఇవ్వలేదని అభిప్రాయపడ్డారు. సూర్యాపేటలో గెలిచేది రమేష్ రెడ్డి అని చిన్న పిల్లల్ని అడిగినా చెబుతారని, సర్వేల్లో కూడా ఇదే తేలిందని అన్నారు. కార్యకర్తల అభీష్టం మేరకు ఈరోజు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తానని ఆయన ప్రకటించారు. 2018 ఎన్నికల్లో జరిగిందే మళ్లీ రిపీట్ అయ్యిందని, కొందరు జిల్లా సీనియర్ నేతల వైఖరి కారణంగా టిక్కెట్ చేజారిందని ఆయన వాపోయారు. ఇన్నాళ్లు పార్టీని కాపాడుకున్నా ఫలితం దక్కలేదని అన్నారు. అంతకుముందు సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదరరెడ్డిని ఖరారు చేస్తూ పార్టీ గురువారం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో టికెట్ ఆశించి భంగపడిన పటేల్ రమేష్ రెడ్డి పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఆయన అనుచరులు హైదరాబాద్ విజయవాడ రహదారిపై జనగాం క్రాస్ రోడ్డు వద్ద రాస్తారోకో చేయడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.ఆందోళన చేసిన కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. వరుసగా రెండోసారి టిక్కెట్ ఆశించి భంగపడడంతో రమేష్ రెడ్డి ఇంట్లో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న ఆయన సతీమణి లావణ్య రెడ్డి భోరున విలపించారు. పార్టీ కోసం రాత్రీ పగలు కష్టపడితే పార్టీ ఇచ్చే ప్రతిఫలం ఇదేనా? అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కార్యకర్తలు, ఆయన అభిమానులు, కుటుంబసభ్యులు రమేష్ రెడ్డి ఇంటికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

ఇండియా ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫేర్ 2023లో రీసెంట్ పాత్ బ్రేకింగ్ ఇనిషియేటివ్

న్యూఢిల్లీ, నవంబర్ 10:భారతదేశంలోని మైనింగ్ మరియు మినరల్ సెక్టార్‌లో జరుగుతున్న పథ బ్రేకింగ్ సంస్కరణల గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడానికి, గనుల మంత్రిత్వ శాఖ భారతదేశంలో "కనెక్టింగ్ బియాండ్ మైనింగ్" థీమ్‌తో అత్యాధునిక మైనింగ్ పెవిలియన్‌ను ప్రదర్శిస్తుంది. ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫేర్ - 2023 (ఎఐఈ) న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో 14 నుండి 27 నవంబర్ 2023 వరకు.

506 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రగతి మైదాన్‌లోని హాల్ నెం. 5లో ఏర్పాటు చేయనున్న మైనింగ్ పెవిలియన్ యొక్క ప్రధాన ఆకర్షణలు గనుల దగ్గరి వీక్షణను అందించే వర్చువల్ రియాలిటీ ఎక్స్‌పీరియన్స్, ఇంటరాక్టివ్ గేమ్‌ల ద్వారా మైన్స్ మరియు మినరల్స్ గురించి అవగాహనను వ్యాప్తి చేయడానికి కిడ్స్ జోన్. , పెవిలియన్ లోపల ఇంటరాక్టివ్ డిజిటల్ కమ్యూనికేషన్ మరియు రీసైక్లింగ్‌పై వర్క్‌షాప్‌లు.

మన దైనందిన జీవితంలో గనులు పోషిస్తున్న కీలక పాత్ర గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడం ఈ చొరవ లక్ష్యం, మన ఫుడ్ ప్లేట్లలోని విషయాల నుండి విద్యుత్ ఉత్పత్తి, మొబైల్ ఫోన్ బ్యాటరీలు మరియు ఔషధాల ఉత్పత్తి వరకు ప్రతిదానిని ప్రభావితం చేస్తుంది. గనులు మరియు ఖనిజాలు మన దైనందిన జీవితానికి వెన్నెముక.

మానవ ప్రగతికి ఖనిజాలు మూలాధారం. అవి అనేక పరిశ్రమలకు ముడిసరుకుగా మాత్రమే కాకుండా తక్కువ కర్బన-ఉద్గార ఆర్థిక వ్యవస్థకు ప్రపంచ పరివర్తనకు శక్తివంతం కావడానికి కీలకమైనవి మరియు కీలకమైనవి మరియు 'నెట్ జీరో' నిబద్ధతకు అవసరమైన పునరుత్పాదక ఇంధన సాంకేతికతలు.

ఎలక్ట్రానిక్స్, టెలికాం, రవాణా మరియు రక్షణ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల ఆధునిక అవసరాలను తీర్చడానికి ముఖ్యమైన లిథియం, కోబాల్ట్ ఉ టైటానియం వంటి కొత్త యుగం ఖనిజాలతో సహా కీలకమైన ఖనిజాల జాబితాను ఇటీవల ప్రభుత్వం గుర్తించింది.

ఇటీవలి సంవత్సరాలలో, మైనింగ్ రంగాన్ని ప్రైవేట్ భాగస్వామ్యానికి మరియు ప్రత్యేకించి ఖనిజ అన్వేషణకు తెరవడానికి ప్రభుత్వం ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టింది. నేడు, దేశంలో అన్వేషణ వేగాన్ని పెంచడానికి అనేక గుర్తింపు పొందిన ప్రైవేట్ అన్వేషణ ఏజెన్సీలు ఉన్నాయి.

మైనింగ్ పెవిలియన్, కనెక్టింగ్ బియాండ్ మైనింగ్, సందర్శకులకు ఈ రంగంలో సంస్కరణలు తీసుకురావడంలో ప్రభుత్వం చేస్తున్న కృషి, అన్వేషణలో పురోగతి, వేలం మరియు ఫలితంగా రాష్ట్రాలతో పాటు రాష్ట్రాలకు వచ్చే ఆదాయంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా మినరల్ ఫండ్ ద్వారా మైనింగ్ ప్రాంతాల అభివృద్ధి

పెవిలియన్‌లోని ప్రత్యేక కిడ్స్ జోన్ మరియు VR జోన్ పిల్లలకు గనులు మరియు మైనింగ్ గురించిన సమాచారాన్ని పంచడం, వారి కోసం వివిధ రకాల ఆటలు మరియు పోటీలు నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఖనిజాల గురించి ఆకర్షణీయమైన సమాచారం, వివరణలతో పాటు అందించబడుతుంది. 200 మంది పిల్లలకు వివిధ గ్రూపులుగా వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు. అదనంగా, సాధారణ ప్రజల కోసం సెల్ఫీ జోన్ కోసం ఏర్పాట్లు ఉంటాయి.

కామారెడ్డిలో నామినేషన్ వేసిన రేవంత్ రెడ్డి

కామారెడ్డి, నవంబర్ 10:టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కేసీఆర్ పూర్వీకుల గ్రామమైన కొనాపూర్‌కు చెందిన ప్రజలు కొంత డబ్బులను విరాళాల రూపంలో సేకరించి రేవంత్ రెడ్డికి అందించారు. ఈ డబ్బును రేవంత్ రెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు వినియోగించారు. కాగా, ప్రత్యేక హెలికాప్టర్‌లో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో కలిసి హైదరాబాద్ నుంచి రేవంత్ కామారెడ్డికి చేరుకున్నారు. ఆ తర్వాత భారీర్యాలీతో వెళ్లిన రేవంత్ రెడ్డి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిద్ధరామయ్య, సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ, ఆ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, తెలంగాణ జన సమితి చీఫ్ కోదండరాం, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, కర్ణాటక మంత్రి బోస్ రాజు తదితరులు ఉన్నారు.

ఇది ఇలా ఉంటే రేవంత్ రెడ్డి ఈ నెల 6న తన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో నామినేషన్ దాఖలు చేశారు. కాగా, గతంలో కామారెడ్డి అసెంబ్లీ స్థానం నుంచి షబ్బీర్ అలీ ప్రాతినిధ్యం వహించారు. ఇప్పటి వరకు కామారెడ్డి నుంచి పోటీచేసిన షబ్బీర్ అలీ ఈసారి నిజామాబాద్ అర్బన్ నుంచి బరిలోకి దిగుతున్నారు..

చెస్ ఛాంపియన్ సంహితకు ఉజ్వల భవిష్యత్తు

- జాతీయస్థాయి గోల్డ్ మెడల్ సాధించినందుకు సన్మానించిన తెలంగాణ చేస్ అసోసియేషన్

హైదరాబాద్ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్)అతిపిన్న వయసులోనే క్రీడా పట్ల ఆసక్తి పెంచుకొని నిలకడగా రాణిస్తూ జాతీయస్థాయిలో ఛాంపియన్ షిప్ సాధించిన చెస్ క్రీడాకారిణి సంహిత పుంగవనం ను తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సన్మానించింది. ఇటీవల జార్ఖండ్ లో జరిగిన 36వ జాతీయ చెస్ ఛాంపియన్షిప్ అండర్-9విభాగంలో గోల్డ్ మెడల్ సాధించింది. ఈరోజు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చేస్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ, కేవలం మూడున్నర సంవత్సరాల వయసులోనే చెస్ పట్ల ఆసక్తి పెంచుకొని ప్రతి సంవత్సరం అంచలంచలుగా రాణిస్తూ రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో పతకాలు సాధిస్తున్నసంహిత పుంగవనం కు ఎంతో ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని ఆ క్రీడాకారిణి ని తీర్చిదిద్దుతున్న కింగ్స్ చెస్ అకాడమీ నిర్వాహకులను ఆయన అభినందించారు. భవిష్యత్తు చెస్ ఛాంపియన్లను తీర్చిదిద్దడంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) సహకారం మరువలేనిదని ప్రతివారం తాము చేసే క్రీడా పోటీలు నిర్వహించుకోవడానికి సాట్స్ ఇస్తున్న సహకారంతోటే ఇటువంటి చెస్ ఆణిముత్యాలు ఛాంపియన్లుగా రాణిస్తున్నారని ఆయన అన్నారు. ఇటువంటి ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహిస్తే మరింత మంది ఛాంపియన్లుగా తెలంగాణ రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి ఖ్యాతిని తీసుకొచ్చే అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కింగ్స్ చేస్తాకాడమీ నిర్వాహకులు సాకేత్ అంతర్జాతీయ ఆర్బిటర్లు ఆర్ చంద్రమౌళి,ఆర్ శ్రీరామ్ లోకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తల్లి చేతిలో బిడ్డ లెక్క..కేసీఆర్ చేతిలో తెలంగాణ భద్రంగా ఉంటది : మంత్రి హరీశ్ రావు

సిద్దిపేట, నవంబర్ 10: అబద్ధాలతో అధికారంలోకి రావాలాని కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నది. చంటి పిల్ల కన్న తల్లి చేతుల్లో ఎంత క్షేమంగా ఉంటుందో కేసీఆర్ చేతుల్లో తెలంగాణ అంత సురక్షితంగా ఉంటుందని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ బ్లాక్ ప్రెసిడెంట్ ముశినం శ్రీనివాస్ (మాంగోలు), కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ఎన్ఎస్‌యూఐ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు శ్రావణ్ తదితరులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజల మీద ప్రేమ తక్కువ.. అధికారం మీద యావ ఎక్కువ అని విమర్శించారు. అబద్ధాలతో అధికారంలోకి రావాలనుకుంటున్న కాంగ్రెస్‌తో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పదికి పది మనమే గెలవ బోతున్నామని స్పష్టం చేశారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి తెలంగాణకు వచ్చి మేము ఐదు గంటలు కరెంట్ ఇస్తున్నాం అన్నాడు. మన రాష్ట్రంలో గత 8 ఏళ్లుగా వ్యవసాయానికి ఇబ్బంది లేకుండా కరెంట్ ఇస్తున్నాం.

రైతుబంధు సృష్టి కర్త మన కేసీఆర్ నేడు తెలంగాలో బంగారంల రెండు పంటలు పక్కాగ పండుతున్నామయంటే అది కేసీఆర్ ఘనతే అన్నారు. ఒక నాడు కరువుతో ఉన్నాం. నేడు సస్యశ్యామలంగా మార్చుకున్నాం. మళ్లీ కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే 10ఏండ్లు వెనక్కి పోతామని హెచ్చరించారు. అందరం కలిసి అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్ అవినీతి పాలన అంతమొందించాలి

- కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్

హైదరాబాద్ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన అంతమొందించేందుకు ప్రజలంతా ఏకధాటిపై రావాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ అన్నారు. శుక్రవారం నాగోల్ లోని బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం మద్దతు కోరుతూ ఇంటికి వచ్చాడు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ గతంలో బీసీ దళపతి అయిన ఆర్ కృష్ణయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించుకున్నామని, ఈసారి ఎల్బీనగర్ లో బీసీ బిడ్డ అయిన మధు యాష్కీ గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపుతామని అన్నారు. బీసీలను రాజకీయ పార్టీలు ఓటు వేసే యంత్రాలు గానే గుర్తిస్తున్నారా తప్ప, రాజ్యాధికారంలో వాటా ఇస్తలేరని అన్నారు.బి అర్ ఎస్ పాలనలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని అన్నారు.

మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ వందల కోట్లు సంపాదించుకున్నాడు తప్ప ప్రజల కోసం ఏమి చేయలేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బి.ఆర్.ఎస్ పార్టీని ప్రజలు గద్దె దించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ కుటుంబానికి కమిషన్లు వచ్చే పనులు మాత్రమే చేపట్టారని, ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఉపయోగపడే పనులు చేయలేదని ఆయన విమర్శించారు. బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి కల్వకుంట్ల కుటుంబం ఒకటే బంగారు కుటుంబంగా మారిందని, పేద ప్రజల బతుకులు మారలేదని అన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరని అన్నారు. విద్యావంతుడు రాజకీయవేత్త అయిన మధుయాష్కిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగోజి గూడా కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీనగర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు పున్న గణేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, మమత నగర్ కాలనీ ప్రతినిధులు అమరేందర్ రెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చౌటుపల్లి సురేశ్, తెలంగాణ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జలపల్లి కిరణ్, గ్రేటర్ ఉపాధ్యక్షుడు పండరినాథ్, రాపోలు నరసింహ ,గడ్డం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభం

అమరావతి, నవంబర్ 10: తిరుచా నూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ధ్వజారోహణంతో శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, అభిషేకం అనంతరం నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గరుత్మంతుని చిత్రం ఉన్న ధ్వజ పటాన్ని ఆరోహణం చేశారు.

టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి దంపతులు, జేఈవో సదా భార్గవి, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, విజివో బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమ సలహాదారు శ్రీనివాసా చార్యులు, కంకణ భట్టార్ మణికంఠ స్వామి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో ఎవి ధర్మారెడ్డి శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్పకళాశాలలో ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, తిరుమల -తిరుపతి స్పిరుచువల్ సొసైటీ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన శాలను ప్రారంభించారు.

ఈవో ఎవి ధర్మారెడ్డి మాట్లాడుతూ ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని , మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమీ తీర్థం కు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ సందర్భంగా చెన్నై కు చెందిన హిందూ మహాసభ ట్రస్ట్ చైర్మన్ డి ఎల్ వసంత కుమార్ తదితరులు అమ్మవారికి ఆరు గొడుగులను కానుకగా అందించారు.

భద్రాచలం సిపిఐకి భారీ షాక్..!

- బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్న రాంప్రసాద్

ఖమ్మం, నవంబర్ 10::భద్రాచలం సిపిఐకి భారీ షాక్ తగిలింది.. ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ రావులపల్లి రాం ప్రసాద్ ఆ పార్టీకి రాజీనామా చేశారు..ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మ

వరల్డ్ కప్‌లో రికార్డుల వీరుడికి ఐసీసీ అవార్డు..

– 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' గెలుచుకున్న కివీస్ చిచ్చరపిడుగు

న్యూఢిల్లీ నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);న్యూజిలాండ్ యువ ఓపెనర్ రచిన్ రవీంద్ర ప్రతిష్ఠాత్మక ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుచుకున్నాడు. అక్టోబర్ నెలకుగానూ అతడు ఈ అవార్డు అందుకున్నాడు. ఆరంగేట్రం వరల్డ్ కప్‌లో రికార్డులు బద్దలు కొడుతున్న ఈ యంగ్‌స్టర్ నామినేట్ అయిన మొదటిసారే విజేతగా నిలవడం విశేషం.ఐసీసీ నిర్వహించిన పోలింగ్‌లో భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా, దక్షిణాఫ్రికా ఓపెనర్ క్వింటన్ డికాక్ కంటే ఎక్కువ ఓట్లతో ఈ కివీ బ్యాటర్ అవార్డును ఎగరేసుకుపోయాడు. 'ఐసీసీ అవార్డు గెలిచినందుకు చాలా సంతోషంగా ఉంది. నాతో పాటు జట్టుకు ఈ నెల చాలా ప్రత్యేకం. భారత్‌లో వరల్డ్ కప్ ఆడడం మరింత ప్రత్యేకం' అని రవీంద్ర అన్నాడు. ఇక మహిళల విభాగంలో వెస్టిండీస్ ఆల్‌రౌండర్ హేలీ మాథ్యూస్విజేతగా నిలిచింది. దాంతో, ఈ అవార్డు కోసం పోటీపడిన న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ అమేలియా కేర్, బంగ్లాదేశ్ స్పిన్నర్ నహిదా అక్తర్‌లకు నిరాశే మిగిలింది.ప్రపంచ కప్‌లో వీర విహారం చేస్తున్న కివీ ఓపెనర్ రచిన్ రవీంద్ర రికార్డులు తిరగరాస్తున్నాడు. మేటి బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ.. భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ రికార్డులను బద్దలు కొడుతున్నాడు. ఈ మెగా టోర్నీ మొదలైన అక్టోబర్ నెలలో రచిన్ ఏకంగా 406 పరుగులు సాధించాడు. ఈ టోర్నీలో అత్యధిక పరుగుల వీరుడిగా మరో రికార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకూ 9 ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలతో కలిపి 565 పరుగులు కొట్టాడు.అంతేకాదు ప్రపంచ కప్‌లో 5 సార్లు 50ప్లస్ స్కోర్ చేసిన మూడో కివీ బ్యాటర్‌గా రచిన్ రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. గురువారం శ్రీలంకపై అద్భుత విజయంతో న్యూజిలాండ్ సెమిస్ బెర్తుకు మరింత చేరువైంది. రన్‌రేటులో పాకిస్తాన్ కంటే మెరుగ్గా ఉండడంతో కేన్ విలియమ్సన్ సేనకే నాలుగో బెర్తు దక్కే చాన్స్ ఉంది. అదే జరిగితే.. నవంబర్ 15న తొలి సెమిఫైనల్లో భారత్, బ్లాక్‌క్యాప్స్ తలపడనున్నాయి. ఇక టీమిండియాకు 2019 ఎడిషన్ సెమిఫైనల్లో ఎదురైన పరాభవానికి ప్రతీకారం తీర్చుకొనే సమయం రానే వచ్చింది.

తెలంగాణాలో ఈసారి మార్పు తథ్యం - కెసిఆర్ ఇంటికెళ్లడం ఖాయం- డికె శివకుమార్

అమరావతి, నవంబర్ 10:తెలంగాణ సమాజం మార్పు కోసం చూస్తోందన్నారు కేపీసీసీ అధ్యక్షుడు , కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు గాను ఆయన శుక్రవారం విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి డీకే రోడ్డు మార్గాన కోదాడ , హుజూర్ నగర్ చేరుకోనున్నారు. ఈ సందర్భంగా శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ.సీఎం కేసీఆర్ ఎప్పుడూ మమ్మల్ని తలుచుకోనిదే నిద్రపోరని దుయ్యబట్టారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తరుఫున ఐదు గ్యారెంటీలు అమలవుతున్నాయని తెలిపారు. సీఎం కుర్చీకోసం కొట్లాటలు జరగడం లేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణలో అసమర్థ పాలనతో ప్రజలు విసిగిపోయారని శివకుమార్ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అధికారంలోకి వస్తుందని.. ప్రజలు కూడా ఇప్పటికే కేసీఆర్ ను సాగ నంపడానికి సిద్ధమయ్యారని ఆయన తెలిపారు. సోనియాకు కృతజ్ఞతలు తెలపాలని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. కేసీఆర్ ఫాంహౌజ్‌లో రెస్ట్ తీసుకోవాల్సిందేనని డీకే చురకలంటించారు. తన పేరుతో నకిలీ లెటర్ సృష్టించారని.. కర్ణాటకలో ఫేక్ లెటర్‌పై ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. తెలంగాణకు మేం డబ్బులు పంపిస్తున్నామని ఆరోపణలు చేస్తున్నారని.. మేం డబ్బులు పంపిస్తే బీఆర్ఎస్ నిద్ర పోతుందా అని డీకే శివకుమార్ ప్రశ్నించారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి : మంత్రి హరీశ్ రావు

మెదక్, నవంబర్ 10:(నేటి నిజం ప్రతినిధి):బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి. సునితామహేందర్‌రెడ్డి గెలిస్తే నర్సాపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే నామినేషన్ ర్యాలీలో మంత్రి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెటుకున్నాడు. సంక్షేమ ఫలాలను అందరికి పంచేలా చూశారు. పదకొండు సార్లు కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే ఏమీ చేయలేదు.

బీజేపీకి ఒకటే సీటు వచ్చిందని ఈసారి డిపాజిట్లు కూడా రావన్నారు. బీజేపీ డక్ అవుట్, కాంగ్రెస్ రన్ అవుట్ అయితే, కేసీఆర్ సెంచరీ కొడుతార న్నారు. రాష్ట్రంలో 28 లక్షల మోటర్లు ఉన్న రైతులు కేసీఆర్‌ను కాదని ఇతర పార్టీలకు ఓటు వేయరన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసే అభ్యర్థి ఇప్పటి వరకు సర్పంచి కూడా కాలేదు. రాష్ట్రంలో గెలిచే పార్టీ బీఆర్ఎస్ పార్టీ, ఇతర పార్టీలు గెలిస్తే అభివృద్ధి జరగదన్నా రు. సునీతా రెడ్డిని ఎమ్మెల్యే చేయండి, మదన్ రెడ్డిని ఎంపీ చేసే బాధ్యత నాది అని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజ్రీవాల్‌పై కాషాయ పాలకుల భారీ కుట్ర : ఆప్ నేత సంజయ్ సింగ్

న్యూఢిల్లీ, నవంబర్ 10:ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను మద్యం కుంభకోణంలో ఇరికించేందుకు భారీ కుట్రకు కాషాయ పాలకులు తెరలేపారని ప్రస్తుతం జైలులో ఉన్న ఆప్ నేత సంజయ్ సింగ్ (రాజ్యసభ్యుడు) ఆరోపించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంజయ్ సింగ్‌ను ఢిల్లీలోని రోజ్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ వీడియోను ఆప్ ట్విట్టర్‌లో షేర్ చేసింది.

కేజ్రీవాల్‌ను ఇరికించేందుకు భారీ కుట్ర జరుగుతోంది..ఆయనను అరెస్ట్ చేయడమే కాదు కాషాయ పాలకులు ఆయనకు హాని తలపెట్టేందుకు పెద్ద స్కెచ్ వేస్తున్నారని సింగ్ ఈ వీడియోలో పేర్కొన్నారు. మద్యం స్కామ్‌కు సంబంధించి గత నెలలో ఈడీ సంజయ్ సింగ్‌ను ఆయన నివాసంలో సుదీర్ఘంగా ప్రశ్నించిన అనంతరం అదుపులోకి తీసుకుంది.

లిక్కర్ స్కామ్‌కు సంబంధించి మనీల్యాండరింగ్ కేసులో ప్రశ్నించేందుకు ఈడీ కేజ్రీవాల్‌కు ఇటీవల సమన్లు జారీ చేసిన నేపథ్యంలో సంజయ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. బీజేపీ కనుసన్నల్లోనే ఈడీ తనకు సమన్లు జారీ చేసిందని కేజ్రీవాల్ ఆరోపించారు. కాగా ఇదే కేసులో అరవింద్ కేజ్రీవాల్ సహచరులు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్‌లు ఈడీ కస్టడీలో ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులయ్యే బీఆర్ఎస్ పార్టీలో చేరికలు : ఎమ్మెల్యే సైదిరెడ్డి

సూర్యపేట, నవంబర్ 10: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు కేశబోయిన కృష్ణయ్య తన అనుచరులు, గ్రామానికి చెందిన పలు కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు.

పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ..ఎమ్మెల్యే సైదిరెడ్డి అందరిని నవ్వుతూ పలకరిస్తారని, ప్రతి ఒక్కరితో ప్రేమ పేర్వకంగా ఉంటారన్నారు. హుజుర్ నగర్ అభివృద్ధి ఆయనతోనే సాధ్యమని బీఆర్ఎస్ పార్టీలో చేరామన్నారు. పార్టీలో చేరిన వారిలో లింగమ్మ, కేశబోయిన ముత్తయ్య, ఉమ, కేశబోయిన రవి, నాగేంద్ర, తదితరులు ఉన్నారు.

దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి - డి.ఆర్.ఓ నగేష్

నంగారెడ్డి, నవంబర్ 10 (నేటినిజం ప్రతినిధి): దివ్యాంగులు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి నగేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో దివ్యాంగులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమా లో డి.ఆర్.ఓ నగేష్ గారు, అఖిలేష్ రెడ్డి, అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ పరమేష్, జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి నగేష్ మాట్లాడుతూ దివ్యాంగుల ఓటు హక్కు వినియోగించు కోవడం పై అవగాహన కల్పించారు. బ్రెయిలీ లిపిలో ఉన్న కరపత్రాలను అవిష్కరించారు. ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఓటు వేసే విదానం, పద్ధతి పై కలెక్టరేట్ ఏ ఓ పరమే ష్ శిక్షణా ద్వారా అవగాహన కల్పించినారు. జిల్లా సంక్షేమ అధికారి సంధ్యారాణి మాట్లాడుతూ దివ్యాంగులు, వినికిడి లోపం గలవారు, అందులు, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొనేలా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దివ్యాంగుల కొరకు ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద ర్యాంపులు, వీల్ చైర్లు, మెడికల్ వసతులు, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇంటి వద్ద నుండే ఓటు హక్కును వినియోగించుకొవచ్చని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంస్థల ప్రతినిధులు, సంఘ సభ్యులు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ కారును ఢీకొన్న మరో కారు.. తప్పిన ప్రమాదం..

అమరావతి, నవంబర్ 10:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కాన్వాయ్‌లో వాహనానికి ప్రమాదం జరిగింది. సీఎం జగన్ ఇడుపులపాయలో పర్యటనకు వెళ్తుండగా జగన్ ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనుక నుంచి కాన్వాయ్‌లోని మరో వాహనం ఢీకొట్టింది. నెమళ్ల పార్కు నుంచి ఇడుపులపాయ ఎస్టేట్‌కు వెళ్తుండగా ప్రమాదం జరిగింది.

అయితే ఈఘటనలో సీఎం జగన్‌తో పాటు అధికారులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ముఖ్యమంత్రి అక్కడి నుంచి మరో వాహనంలో ఇడుపులపాయ ఎస్టేట్‌కు వెళ్లారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి రెండ్రోజుల పర్యటనలో భాగంగా కడప జిల్లా ఇడుపులపాయలో పలు కార్యక్రమాలకు హాజరవుతున్నారు. ఇందులో భాగంగానే సీఎం కాన్వాయ్‌లో జగన్ వాహనానికి ప్రమాదం జరిగింది.

ప్రతిపక్ష నాయకుల మాయ మాటలు నమ్మకండి

-మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

మహబూబాబాద్, నవంబర్ 10:(నే ఓటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని కొరిపల్లి, వడ్డ కోత్తపల్లి, పోచారం, గంట్లకుంట, పోచంపల్లి, అవుతాపురం, ఉప్పరగూడెం గ్రామాలల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి మరియు పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డా. నెమరుగొమ్ముల సుధాకర్ రావుతో కలిసి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికలప్పుడు వచ్చే ప్రతిపక్ష నాయకుల మాయ మాటలు నమ్మకండి. మళ్ళీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. సీఎం కేసీఆర్ హయా ంలో బంగారు తెలంగాణ అవుతు ంది. పాలకుర్తిని అభివృద్ధి చేసింది నేనే. పాలకుర్తిని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాను.గత పాలకుల హయాంలో పాలకుర్తి అభివృద్ధి శూన్యం. కేసీఆర్ సహకార ంతో పాలకుర్తిని అన్నింటలో ముందు వరుసలో ఉంచాను. రాష్ట్రంలో అత్యధిక డబుల్ బెడ్ రూం ఇండ్లు పాలకుర్తి నియోజకవర్గంలో కట్టించా ను. మండలంలో అన్ని గ్రామాలకు రోడ్లను, సీసీ రోడ్లు లను వేయించాను. మరోసారి నన్ను ఆశీర్వదించండి అని కోరారు.కష్టకాలంలో మీ అందరికీ తోడున్నానని, మీకు వెన్నంటే ఉంటున్నానని ఎన్నికలప్పుడు వచ్చే ప్రతిపక్ష పార్టీలను నమ్మవద్దని కోరా రు.మీరు నాకు అండగా ఉండండి మీకు అండగా నేనుంటా అని భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి గోపాలరావు, మండల నాయకులు రామచంద్రయ్య శర్మ, పాలకుర్తి యాదగిరి రావు, ఈదురు ఐలయ్య, శ్రీరాం సుదీర్, ముత్తినేని శ్రీనివాస్,శ్రీ రాం సంజయ్, జ్ఞానేశ్వర చారి, మల్లికార్జున చారి, సర్పంచ్ చింతల భాస్కర్,ఎంపీటీసీలు ఈరెంటి అనురాధ శ్రీనివాస్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

యాదవ కురుమలను నమ్మించి మోసం చేసిన కేసీఆర్ ను ఓడించాలి

– పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

– " మీ మేకల మల్లి బాబు యాదవ్"

ఖమ్మం, నవంబర్ 10:(నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో 18 శాతం ఉన్న యాదవ కురుమలు ఏకమై రాజకీయంగా ఆర్థికంగా బలపడి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను కూడగట్టుకుని తిరుగుబాటు జరిగితే తన అధికారం ఎక్కడ పోతుందోనని అనే భయంతో, బీసీలలోఅతిపెద్ద కులమైన యాదవులను దగ్గర ఉంచుకుంటే గెలుపు ఖాయం అనే దురుద్దేశంతో విభజించు పాలించు విధానంతో గత ఎన్నికలలో యాదవ కురుమలకు వాగ్దానాలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా నమ్మించి మోసం చేసిన కెసిఆర్ ని ఓడించాలని యాదవ కురుమల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గెలిపించాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.

"ఈనెల 11న కూసుమంచిలో బి.వి రెడ్డి పంక్షన్ హాల్ లో జరిగే పాలేరు నియోజకవర్గస్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమానికి ఖమ్మం రూరల్ మండలంలో జీపు జాత మరియు కరపత్రాల ద్వారా ప్రచార కార్యక్రమంలో భాగంగా తల్లంపాడు గ్రామంలో జరిగిన యాదవ ప్రముఖుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ...2018 ఎన్నికలలో కెసిఆర్ ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోయారని, యాదవ కురుమలకు గొర్రెలు ఇస్తానని గేదెలు ఇస్తానని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10లక్షల రూపాయలు ఇస్తానని, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గొర్రెలకు షెడ్లు ఏర్పాటు చేస్తానని, ఖమ్మం జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని, గొర్రెల మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేస్తామని ఎన్నో రకాల వాగ్దానాలు ఇచ్చి ఓట్లు వేయించుకున్న తర్వాత ఏ ఒక్కటి నెరవేర్చలేదని, 2014నుండి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు కూడా వాగ్దానాలు ఇచ్చి నమ్మకద్రోహం చేసిన కెసిఆర్ ను ఓడించాలని గతంలో యాదవ కురుమల సమస్యలకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి, గుర్తింపు తీసుకొచ్చిన కాంగ్రెస్ పార్టీని ఈసారి బలపరచాలని మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రెల సంఘం అధ్యక్షులు సోమనబోయిన లింగయ్య, బరిగెల రాంమ్మూర్తి, సోమనబోయిన సత్యనారాయణ, సంపసాని తిరపయ్య, బారి విజయ్ కుమార్, ఆవుల వల్లరాజు, నూకల సూర్యనారాయణ, సంకబుడ్డి లింగయ్య, సంపసాని అచ్యుతరావు, బమ్మిడి శ్రీనివాసరావు, ఎనిక చందు, సంకబుడ్డి లింగా, చల్లా నాగేశ్వరరావు, పాశం నాగేశ్వరరావు, వల్లాల లింగయ్య, సిలివేరి గణేష్, మేకల సాయి తదితరులు పాల్గొన్నారు.

గోశాలలో ఉన్నటువంటి గోవులకు విముక్తి కలిగించండి

– గో ఆధారిత సేంద్రియ వ్యవసాయం వైపు మళ్ళించండి

–శ్రీ వేములవాడ రాజరాజేశ్వరి స్వామి టెంపుల్ ఈవోను కలిసిన రైతు సంక్షేమ సేవా సంఘం



హైదరాబాద్ నవంబర్ 10(ఎక్స్ ప్రెస్ న్యూస్) గోశాలలో ఉన్నటువంటి గోవులకు విముక్తి కలిగించాలని రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వేములవాడ రాజరాజేశ్వరి స్వామి టెంపుల్ ఈవో కృష్ణ ప్రసాద్ ను హైదరాబద్ లోని దేవాదాయ శాఖా కార్యాలయం లో కలిసిన వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రైతు సంక్షేమ సంఘం ఆర్గనైజేషన్ నడిపిస్తున్న వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం రైతు సేవా సంఘం గో ఆధారిత సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను తమ సంఘం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. గోశాలలో ఉన్నటువంటి గోవులకు విముక్తి కలిగిస్తున్నట్లయితే ఆవు మూత్రం పేడ జీవామృతం ద్వారా భూమి సారావంతమై అందులో పండించిన పంట తిన్నవాళ్లు ఆరోగ్యవంతులవుతారన్నారు. రైతును ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లిస్తూ రైతు సేవా సంక్షేమం సంఘం ద్వారా రైతులకు ఫ్రీగా గోవులను అందిస్తూ రైతు సంక్షేమ సంఘం ఆర్గనైజేషన్ నడిపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం ముఖ్య సలహాదారులు మహేశుని లక్ష్మయ్య , జనరల్ సెక్రెటరీ ఏళ్ల ఉపేందర్ రెడ్డి లీగల్ అడ్వైజర్ దొంతినేని శ్రీనివాస్ రావు , శ్రీ వేములవాడ రాజరాజేశ్వరి స్వామి టెంపుల్ ఈవో కృష్ణ ప్రసాద్ ను కలిసి గోశాలలో ఉన్నటువంటి ఆవులకు విముక్తి కల్పించమని కోరినట్లు తెలిపారుబాల్గురి ఆంజనేయులు మల్లారెడ్డి ; సిద్దయ్య గౌడ్ ఔ. భరత్, విశ్వానాథ్ తదితరులు పాల్గొన్నారు.

అందరం ఏకమౌదాం, అవినీతి పాలనను అంతం చేద్దాం

–బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవూరి సత్యనారాయణ గౌడ్

సంగారెడ్డి నవంబర్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); అందరం ఏకమైద్దాం, అవినీతి పాలనను అంతం చేద్దామని బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోవూరి సత్యనారాయణ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీవై పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ అవినీతి పాలకులకు, అజ్ఞానంతో మెదిలే నాయకులకు తగిన బుద్ధి చెప్పే విధంగా సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు కన్న కలలను సాకారం చేసుకొని సంగారెడ్డి నియోజకవర్గంను బీసీవై పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ నేతృత్వంలో బడుగు బలహీన వర్గాల మరియు పేదరికంతో బాధపడుతున్న అగ్రవర్ణాలను సంపూర్ణంగా అభివృద్ధి పథ దిశలో ముందుకు తీసుకెళ్తూ అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం చేస్తూ అభివృద్ధి పథంలో ముందు ఉంటూ సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటానని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో బీస